ప్రజాశక్తి

గురువారం 19 సెప్టెంబర్ 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

ఏలూరు కాల్వకు పడిన గండి

ఏలూరు కాలువ గండి పూడ్చేదెప్పుడో?

- ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం
- రైతులకు తీరని కష్టం
- చెరువుల్లా మారిన పొలాలు

ప్రజాశక్తి-గన్నవరం: ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం వల్ల కేసరపల్లి గ్రామ పరిధిలోని రైతులు మూల్యం చెల్లించాల్సి వచ్చింది. అంతేగాక జగనన్న కాలనీకి దారి లేకుండా పోయింది. రోడ్ల నిండా మురుగునీరే కమ్మేసింది. ముఖ్యంగా రైతులు, కౌలుదారులు నిండా మునిగిపోయారు. ఇప్పట్లో వీరి కష్టం తీరే పరిస్థితి కనిపించడం లేదు. వివరాల్లోకి వెళితే.. గన్నవరం మండలం కేసరపల్లి వద్ద ఏలూరు కాలువకు 15 రోజుల క్రితం గండి పడింది. అప్పటి నుండి కాలువలో నీరంతా పొలాల్లోకి వెళ్లిపోతోంది. దీంతో పొలాలన్నీ చెరువులా మారిపోయాయి. బుడమేరు వరద తగ్గినా ఏలూరు కాలవ నీరంతా పొలాల్లోకి వెళ్లిపోవడంతో వరి మొత్తం కుళ్ళిపోయి దుర్వాసన వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 600 ఎకరాల్లో సాగు చేసిన రైతులకు కష్టాలు, అప్పులు మిగిలాయని కన్నీరు పెడుతున్నారు. మరోవైపు జగనన్న కాలనీకి దారి లేకుండా పోయింది. కాలవలోని నీరంతా కాలనీని చుట్టేసింది. రోడ్లన్నీ కొట్టుకుపోయాయి. జనాలు వెళ్లే అవకాశం లేకుండా ఉంది. ఇళ్లు పాడైపోతున్నాయని చెప్తున్నారు. రైతులకు దుఃఖాన్ని మిగిల్చిన ఏలూరు కాల్వ గండిని పూడ్చేందుకు ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. సహజంగా కాలువకు ఎక్కడైనా గండి పడితే వెంటనే పుడ్చించే

చెరువులా ఉన్న వరి పొలాలు

అధికారులు కేసరపల్లి విషయంలో ఎందుకు నిర్లక్ష్యంగా వహిస్తున్నారు తెలియడం లేదని అంటున్నారు. 15 రోజుల నుంచి ఇరిగేషన్ అధికారులు ఇటువైపు చూడలేదని రైతులు ఆగ్రహిస్తున్నారు. ఇంకా ఎన్ని రోజులు ఈ కాలంలో నీరంతా పొలాల్లో ఉండాలో తెలియడం లేదు. ఎకరానికి 15 వేల నుంచి 20 వేల వరకు పెట్టుబడి నష్టపోయారు. కౌలు రైతుల పరిస్థితి మరీ దయనీయంగా మారింది. ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యం వీడి కాలువకు పడిన (మిగతా 2లో)

ఆక్వాకు రూ.3.65 కోట్ల నష్టం

నివేదిక సిద్ధం చేసిన మత్స్యశాఖ

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలకు ఆక్వా రైతులు, మత్స్యకారులకు భారీ నష్టం వాటిల్లింది. ఆక్వా చెరువులకు గండ్లు పడ్డాయి. మత్స్యకారుల వలలతోపాటు, వరద సహాయక కార్యక్రమాలకు వెళ్లిన బోట్లు దెబ్బతిన్నాయి. దీనికి సంబంధించి మత్స్యశాఖ అధికారులు తుది నివేదికను సిద్ధం చేశారు. 12 మండలాల్లో 1226 మందికి 3 కోట్లా 65 లక్షల 49 వేలా 212 రూపాయలు నష్టం వాటిల్లినట్లు నిర్ధారించారు. ఈ మేరకు మరో రెండు రోజుల్లో ప్రభుత్వానికి నివేదికను అందించనున్నారు. చల్లపల్లి మండలంలో 1.78 హెక్టార్లలో, మోపిదేవిలో 106.80, ఘంటసాలలో 0.2, అవనిగడ్డలో 9.54, నాగాయలంకలో 423.42, కోడూరులో 309.73, నందివాడలో 548.1, బాపులపాడులో 414.82, పెనమలూరులో 0.53, ఉంగుటూరులో 15.67 హెక్టార్లలో చెరువులు దెబ్బతిన్నాయి. పూడిక పడిన చెరువులకు హెక్టారుకు రూ.18 వేల చొప్పున, గండ్లు పడిన చెరువులకు హెక్టారుకు రూ.10 వేల చొప్పున ప్రభుత్వం పరిహారం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. మొత్తం 1832 హెక్టార్లలో చెరువులకు సంబంధించి 3 కోట్ల 29 లక్షల 88 వేల 212 రూపాయల మేర నష్టం వాటిల్లింది. ఈ మండలాలతోపాటు మచిలీపట్నం, కృత్తివెన్ను మండలాల్లో మత్స్యకారులకూ నష్టం వాటిల్లింది. విజయవాడ వరద ప్రాంతాల్లో సహాయక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్లిన ఆరు మత్స్యకారుల బోట్లు పూర్తిగా, 75 పాక్షికంగా దెబ్బతిన్నాయి. భారీ వరదల నేపథ్యంలో 596 వలలు పూర్తిగానూ, ఏడు పాక్షికంగానూ దెబ్బతిన్నాయి. పూర్తిగా దెబ్బతిన్న మోటారు బోట్లకు రూ.20 వేలు, ఇతర పడవలకు రూ.15 వేలు, పాక్షికంగా దెబ్బతిన్న పడవలకు రూ.6 వేలు, పూర్తిగా దెబ్బతిన్న వలకు రూ.5 వేలు, పాక్షికంగా దెబ్బతిన్న వలకు రూ.3 వేల చొప్పున పరిహారం అందించాల్సింది. బోట్లు, వలలకు మొత్తం రూ. 35.61 లక్షల మేర పరిహారం అందాల్సి ఉంది.

జనసేనలోకి ఉదయభాను ?

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపాటు మాజీ ఎంఎల్‌ఎ, మాజీ ప్రభుత్వ విప్, వైసిపి నాయకులు సామినేని ఉదయభాను వైసిపిని వీడనున్నట్లు తెలిసింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా పోటీ చేసిన ఆయన ఓటమిపాలయ్యారు. ఈ నేపథ్యంలో ఆయన వైసిపిని వీడి జనసేనలో చేరాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ఈ మేరకు ఇటీవల బెంగళూరులో జనసేన ముఖ్యులతో ఉదయభాను సమావేశమైనట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఆయన జనసేనలో చేరేందుకు లైన్ క్లియరైనట్లు తెలిసింది. ఈనెలాఖరులోపు జనసేన పార్టీలో చేరనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

వరదలతో గిరిజనుల జీవితాలు అస్తవ్యస్తం

ఎస్‌టి కమిషన్ ఛైర్మన్ డాక్టర్ శంకరరావు

ప్రజాశక్తి - విజయవాడ : ఇటీవల కురిసిన భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు విజయవాడతోపాటు పరిసర ప్రాంతాల్లోని ప్రజల జీవితాలను అస్తవ్యస్తం చేశాయని రాష్ట్ర ఎస్‌టి కమిషన్ ఛైర్మన్ డాక్టర్ డీవీజీ శంకర రావు తెలిపారు. ఎస్‌టిల జీవనోపాధిని బాగా దెబ్బతీశాయని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఎస్‌టి కమిషన్ (మిగతా 2లో)

ఎస్‌టి కమిషన్ ఛైర్మన్‌కు తమ గోడు చెప్పకుంటున్న వరద బాధితులు

ఆదర్శమూర్తి అశ్రుతాంజలి

కీ॥శే॥ నూకల లింగమూర్తి గారు
సుధీర్ టింబర్ డిపో వ్యవస్థాపకులు

మంచికి మారుపేరుగా నిలిచి, సహాయం కోరి వచ్చిన ప్రతి ఒకరికి సహాయ సహకారాలు అందించి,
మంచి వ్యక్తిగా అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన మీరు లేనిలోటు మాకు తీర్చలేనిది.
మీరు చూపిన ఆదర్శ బాటలో పయనిస్తామని తెలియజేస్తూ... మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

కుమారులు - కోడళ్ళు :
నూకల వెంకట శేషగిరిరావు - ప్రమీలారాణి
నూకల వెంకట సాంబశివరావు - లక్ష్మీ

మనుమలు:
నూకల వీర నాగ వెంకట సత్య సుధీర్‌కుమార్ B.Tech, MBA-రత్న మణికీర్తి B.Tech
నూకల మోహన వీర వెంకట వంశీకృష్ణ M.Tech, IIT Delhi-కృష్ణభార్గవి (వైష్ణవి) B.Tech
తల్లం బాల పవన్ కుమార్ -రత్నబింధు

కుమార్తె - అల్లుడు :
తల్లం శేషారత్నం - హనుమంతరావు

మనుమరాళ్ళు:
కర్పూరపు మాధురి MBA - రామకృష్ణ B.Tech
డా॥మోదాల అనుహ్య వీరవాణి BDS-శ్రీరామ అయ్యప్ప B.Tech
డా॥ సీమకుర్తి స్వాతి BDS- మోహన శ్రీనివాస్ B.Tech, MBA(Indore)
ఉరిమి స్వప్న MBA - రాము MBA
డా॥ తల్లం సుష్మిత MBBS

మునిమనవలు : కె.ఎస్.వి.ఎన్.విశ్వనాథ్, జయదీప్ సాయి, ఆనంద్ సాయి, తన్విక్, వీరాన్ష్ కృష్ణ మణిరామ్

ముని మనుమరాళ్ళు : చిన్మయి సాయి, వెంకట నాగశ్రీ లాస్య వేద ప్రియ, శ్రీ లలితా సంజనా, తన్మయి సాయి, శ్రీ సాయి ఖ్యాతి, శ్రీలక్ష్మీ ఆధ్య శ్రీ వీర అభిరామి, శ్రీ వీర కృష్ణబ్రింద యష్మిక

ది.19-9-2024 గురువారం ఏకాదశాహము ఏకోత్తిష్ఠ, షోడశ, సపిండీకరణ, వైకుంఠ సమారాధన, మహాదాశీర్వచనములు కార్యక్రమములన్నియు యాకమూరు గ్రామంలోని సుధీర్ టింబర్ డిపో నందు జరుగును. కావున తెలియపరచటమైనది.

సమన్వయంతో దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు : కలెక్టర్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని కలెక్టర్ డాక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. అక్టోబర్ 3 నుండి 12వ తేదీ వరకు జరిగే ఉత్సవాల ఏర్పాట్లపై బుధవారం నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ సజన, పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు, పశ్చిమ ఎంఎల్‌ఎ సుజనా చౌదరి... సంబంధిత శాఖల అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సృజన మాట్లాడుతూ మూలా నక్షత్రం రోజును దుర్గమ్మకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి పట్టు వస్త్రాలను సమర్పిస్తారని తెలిపారు. పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు మాట్లాడుతూ ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా జిల్లాకు చెందిన పోలీసులతో పాటు ఇతర జిల్లాల నుండి 3,500 మంది సిబ్బంది సేవలను దసరా ఉత్సవాలలో వినియోగించనున్నామన్నారు. ఈ సమావేశంలో డిసిపిలు గౌతమి శాలి, ఎం.కష్ణమూర్తి నాయుడు, అడిషనల్ డిసిపిలు జి.రామకష్ణ, ఎం.రాజారావు, డిఆర్‌వో వి. శ్రీనివాసరావు, ఆర్‌డివో భవాని శంకర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి, దేవస్థానం ఈఈలు ఎల్.రమ, కోటేశ్వరరావు, వివిధ విభాగాల సూపరింటెండెంట్‌లు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

వరద పరిహారం పెంచాలి

సిపిఎం రాష్ట్ర నేత సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి - విజయవాడ : వరద బాధితులకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారం, ప్యాకేజీ పెంచాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు డిమాండ్ చేశారు. సాయం అందరికీ అందించాలని కోరారు. నగరంలోని వరద బాధిత ప్రాంతాల్లో బుధవారం బాబూరావు తదితర సిపిఎం నేతలు పర్యటించారు. ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీపై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకున్నారు. జరిగిన భారీ నష్టంతో పోల్చితే ప్రభుత్వం ప్రకటించిన పరిహారం ఏమాత్రం చాలదని బాధితులు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీతో ఒక మంచం, పరుపు కూడా వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వస్వం కోల్పోయాయని, ఏ వస్తువూ మిగల్లేదు, పదిరోజులపాటు నీళ్లల్లోనే ఉన్నామని, జబ్బుల పాలయ్యాయని తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈసందర్భంగా బాబూరావు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి కనీసం రూ.50 వేలకు తగ్గకుండా పరిహారం ఇవ్వాలని, మోటార్ వాహనాలకు రూ.3 వేలు ఏ మూలకు చాలదని, కనీసం రూ.10 వేలకు పెంచాలని, ఆటో రిపేర్లకు రూ.25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దెబ్బతిన్న ఇళ్ల పునరుద్ధరణకు రూ.5 లక్షలు, పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లకు రూ.2 లక్షలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వరదల్లో మరణించిన ప్రతి కుటుంబానికి రూ.25 లక్షలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్రం రూ.10 వేల కోట్లు తక్షణ సహాయంగా ఇవ్వాల్సి ఉండగా, ఇప్పటికీ మంజూరు చేయకపోవడం శోచనీయమన్నారు. అనంతరం వాంబేకాలనీ, జక్కంపూడిల్లో కొనసాగుతున్న సిపిఎం ఆహార పంపిణీ కేంద్రాలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం జిల్లా నాయకులు బోయి సత్యబాబు, బి.రమణారావు, నాయకులు కె.దుర్గారావు, టి.ప్రవీణ్, కాజ సరోజ, ఝాన్సీ, సిహెచ్.శ్రీనివాస్, పీర్ సాహెబ్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న బోట్ల తొలగింపు ప్రక్రియ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రకాశం బ్యారేజీ వద్ద చిక్కుకున్న బోట్ల తొలగింపు ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. బ్యారేజి వద్ద ఇంకా మిగిలిన రెండు భారీ బోట్లు, ఒక మోస్తరు బోటు తొలగింపు కొనసాగుతోంది. మంగళవారం రాత్రి 40 టన్నుల భారీ బోటును బెకెం ఇన్‌ఫ్రా సంస్థ ఇంజినీర్లు ఎట్టకేలకు ఒడ్డుకు చేర్చారు. ఇనుప గడ్డర్లతో రెండు పడవలను, వీటికి అదనంగా మరో రెండు భారీ పడవలను అనుసంధానించి లాగడంతో బ్యారేజీ గేటుకు చిక్కుకున్న బోటును తొలగించగలిగారు. ఏడు రోజులుగా విశాఖపట్నం, కాకినాడ నుండి వచ్చిన బృందాలతోపాటు పలువురు ఇంజినీర్లు, అధికారులు తీవ్రంగా శ్రమిస్తున్నారు.

నేరాల నివారణకు చర్యలు : డిజిపి

ప్రజాశక్తి - ఏలూరు : రాష్ట్రంలో నేరాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని డిజిపి ద్వారకా తిరుమలరావు తెలిపారు. కేసుల దర్యాప్తులో అధునాతన పద్ధతులను అవలంభిస్తున్నామని చెప్పారు. నగరంలోని ఏలూరు రేంజ్ పోలీసు కార్యాలయాన్ని ఆయన బుధవారం తనిఖీ చేశారు. తొలుత ఆయనకు రేంజ్ ఐజి అశోక్‌కుమార్‌తోపాటు రేంజ్ పరిధిలోని ఎస్‌పిలు స్వాగతం పలికారు. అనంతరం ఎస్‌పిలతో డిజిపి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేరాలపై సమీక్షించామని తెలిపారు. నేరాల నివారణకు తీసుకుంటున్న చర్యలతోపాటు హత్యలు, అత్యాచారాలు, మైనర్లపై అఘాయిత్యాలు, ఆస్తుల వివాదాలు, గంజాయి కేసులు వంటి వాటి దర్యాప్తు, శాఖలో డ్రోన్ల వినియోగం తదితర అంశాలపై చర్చించామన్నారు. విజయవాడ, విశాఖపట్నంలో సైబర్ సెల్ పోలీసుస్టేషన్లు ఉన్నాయని, వీటిని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు రంగం సిద్ధం చేశామని చెప్పారు. సైబర్ నేరాల్లో ప్రస్తుతం పోగొట్టుకున్న సొమ్ము వెనక్కి తీసుకొచ్చేలా కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో గంజాయి, మాదకద్రవ్యాల నివారణకు జిల్లాకు ఒక నార్కోటిక్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయనున్నామన్నారు. పోలీస్ క్యాంటీన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సమావేశంలో ఎస్‌పిలు ప్రతాప్ శివకిషోర్ (ఏలూరు), అద్నాన్ నయీం అస్మీ (పశ్చిమ గోదావరి), నరసింహారావు (తూర్పు గోదావరి), ఆర్.గంగాధర్‌రావు (కృష్ణా), విక్రాంత్ పాటిల్ (కాకినాడ), బొడ్డేపల్లి కృష్ణారావు (అంబేద్కర్ కోనసీమ) పాల్గొన్నారు

మహారాజశ్రీ మచిలీపట్నం సీనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో

ఇ.పి. నెం. 46/18 ఇన్ ఓ. ఎస్. నెం. 413/14

Between:

బంకూరి వెంకటేశ్వరరావు ... డి.హెచ్.ఆర్./పిటీషనర్

మరియు

మేకల వెంకట రంగనాథ్, తండ్రి మంగపతిరావు, హిందువు, డోర్. నెం. 30/272, మస్తాఖాన్‌పేట, మచిలీపట్నం. .... జె.డి.ఆర్./డిఫెండెంట్

డి.హెచ్.ఆర్ తరుపున ఇచ్చిన నోటీసు

పై నెంబరు కేసులో జె.డి.ఆర్. అయినటువంటి మేకల వెంకట రంగయ్యగారి ఇ.పి. షెడ్యూలు దాఖలా ఆస్థిని శ్రీ కోర్టు వారు వేలం వేయుటకు నిర్ణయించి నారు. మీకు ఎన్నిమార్లు బేటా కట్టినను, నోటీసు పంపినను, కావాలని మీరు అందుకొనలేదు. అందు వలన శ్రీకోర్టువారి ఆర్డర్ ప్రకారం ది.30-09-2024వ తేదీన సదరు పై నెంబరు వాయిదా అయివున్నది. ఆ రోజున మీరు గౌరవనీయులైన శ్రీ కోర్టు వారి వద్ద మీరుగాని, మీ అడ్వికేట్గారుగాని హాజరు కాని పక్షంలో మీకు పరోక్షముగా గౌరవనీయులైన శ్రీ కోర్టువారు తీర్మానం చేయుదురని తెలియజేయట మైనది.

వాయిదా తేది: 30-09-2024

మచిలీపట్నం

తేది: 19-09-2024 **ఇట్లు**

వై.వి.నాగభూషణరావు ఎమ్.ఎ., బి.ఎల్

డి.హెచ్.ఆర్. తరుపు అడ్వకేట్

మచిలీపట్నం

సెల్ నెం.**9866635657**

ఇపిఎఫ్‌ఒ ఆధ్వర్యాన వరద బాధితులకు బియ్యం, నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ : ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఇపిఎఫ్‌ఒ) అధికారులు, సిబ్బంది బుధవారం విజయవాడ అజిత్‌సింగ్‌నగర్‌లోని బుడమేరు వరద బాధితులకు బియ్యం, ఇతర నిత్యావసరాలను పంపిణీ చేశారు. గుంటూరులోని రీజనల్ కార్యాలయం ఆధ్వర్యాన గత కొద్దిరోజులుగా ప్రతి రోజూ సుమారు 50 మంది వరద బాధితులకు వీటిని పంపిణీ చేస్తున్నారు. ఈకార్యక్రమంలో రీజనల్ పిఎఫ్ కమిషనర్ గ్రేడ్-1 రాజేశ్వర్ రాజేష్, రీజనల్ పిఎఫ్ కమిషనర్-2 ఎస్.శ్రీకాంత్ రెడ్డి, అసిస్టెంట్ పిఎఫ్ కమిషనర్ జిఆర్‌జెఆర్.మాధవ్ శంకర్, రమేష్, జయ శ్రీనివాస్, ఎన్.రాజేందర్, సిహెచ్.శ్రీనివాసరావు, కృష్ణా అర్జున్, కృష్ణకుమార్, శ్రీధర్‌రెడ్డి, సబేహ, రుషి విద్యాలయం సెక్రెటరీ టి.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ టి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బియ్యం, నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న జిఆర్‌జెఆర్. మాధవ శంకర్, రాజేశ్వర్ రాజేష్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు

చెక్‌బుక్ పోయినది

విజయవాడ, ఎనికేపాడునందుగల వసుంధర ట్రేడర్స్ కు చెందిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎకౌంట్ నెంబర్ : 3298010 10061218, ఐ.ఎఫ్.ఎస్.సి. :UBIN 0532983 కు గల చెక్‌బుక్‌లతో మద్దులపర్వ నుంచి రెడ్డిగూడెం వెళ్ళుతుండగా ఎక్కడో జారి పోయినవి. కనుక దొరికిన వారు **9346238868** నెంబర్ కు ఫోన్ చేయగలరు.

టెన్త్, ఇంటర్ మార్కుల ఒరిజినల్ మెమోలు పోయినవి

మైలవరం మండలం తోలుకోడు గ్రామానికి చెందిన జంగా ప్రమోద్ రెడ్డి, s/o. లక్ష్మిరెడ్డి. నేను గత నెల 29వ తేదీన తోలుకోడు నుండి ఆటోలో మైలవరం వస్తుండగా 10 వ తరగతి, ఇంటర్ మార్కుల మెమో ఒరిజినల్ సర్టిఫికెట్లు ఉన్న బ్యాగ్ ఎక్కడో జారి పోయింది. ఎంత వెతికినా దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ఇట్లు

జంగా ప్రమోద్ రెడ్డి.

S/o. లక్ష్మిరెడ్డి. తోలుకోడు.

ఇంటి. నెంబరు.2-48.

మైలవరం మండలం. ఎన్టీఆర్ జిల్లా-521230.

సెల్ నెం.9390162283.

ఏలూరు కాల్వ గండి పూడ్చేదెప్పుడో ?

(మొదటి పేజీ తరువాయి)

గండికి మరమ్మతు చేయాలని రైతులు కోరుతున్నారు.

మరమ్మతులు చేయాలి : సిపిఎం

కేసరపల్లి వద్ద ఏలూరు కాల్వకు గండి పడి 15 రోజులు దాటినా నేటికీ ప్రభుత్వం పుడ్చకపోవపోవడం సరికాదని సిపిఎం గన్నవరం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు అన్నారు. వరద తగ్గినా కాలువ ద్వారా వచ్చే నీరు ఆ గండి ద్వారా నీరు కింద పొలాల్లోకి వెళు తోందని, రైతులు, కాలనీ నిర్మాణం చేసుకునే వారికి దీనివలన చాలా నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి గండిని పూడ్చాలని కోరారు.

వరదలతో గిరిజనుల జీవితాలు అస్తవ్యస్తం

(మొదటి పేజీ తరువాయి)

సభ్యులు వడిత్యా శంకర్ నాయక్‌తో కలిసి ఆయన... విజయవాడ న్యూ రాజరాజేశ్వరిపేట, వాంబే కాలనీ, జక్కంపూడి తదితర వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. వరదల కారణంగా ఎస్‌టిలు ఎదుర్కొన్న ఇబ్బందులు, వరద ప్రభావం తెచ్చిపెట్టిన కష్టాల నుంచి బాధితులను గట్టెక్కించేందుకు ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు అందించిన సహాయసహకారాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అభివద్ధిలో వెనకున్న గిరిజనులకు వరద మరిన్ని కష్టాలను తెచ్చిపెట్టిందన్నారు. వాంబే కాలనీ బాధితులు... తాము చిన్నచిన్న వ్యాపారాలు చేస్తూ బతుకుతున్నామని ఆయనకు వివరించారు. ఈ పర్యటనలో కమిషన్ కార్యదర్శి కె.రామశేషు, ఏవో ఎం.విజయ్ కుమార్, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ (ఎన్‌టిఎఫ్) ప్రెసిడెంట్ మానుపాటి నవీన్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జె.సునీత, యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.రామచంద్రయ్య, ఎస్‌టి సంక్షేమ సంఘం నేత ఉదయ్ కుమార్, విజయవాడ నార్త్ తహశీల్దార్ సీహెచ్.శిరీషా దేవి, రూరల్ తహశీల్దార్ బి.సుగుణ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన మేయర్ భాగ్యలక్ష్మి

ప్రజాశక్తి - విజయవాడ : కాలుష్యం నుండి మనల్ని మనం కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి కోరారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం నగరంలోని పలు వార్డుల్లో మొక్కలను నాటే కార్యక్రమాన్ని నగర పాలక సంస్థ చేపట్టింది. దీనిలో భాగంగా 46వ డివిజన్లో పాల ఫ్యాక్టరీ దగ్గర జరిగిన కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

బుడమేరు ఆక్రమణలపై పూర్తి నివేదిక : కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి - విజయవాడ : బుడమేరు వరద ముంపు నుండి శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందనించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సజన తెలిపారు. దీనిలో భాగంగా సర్వే, ల్యాండ్ రికార్డులు, ఇరిగేషన్, వీఎంసీ సిటీ ప్లానింగ్, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో వాస్తవ సర్వేనంబర్లతో సహా ఎంత మేరకు ఆక్రమణలకు గురైందీ నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఆక్రమణల గుర్తింపునకు తొలిదశలో తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ సజన.. బుధవారం ఆయా శాఖల అధికారులతో కలెక్టరేట్ ఛాంబర్లో సమావేశమయ్యారు. ఈసమావేశంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాసు, నగరపాలక సంస్థ చీఫ్ సిటీ ప్లానర్ జీవీజీఎస్‌వీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRL CIVIL JUDGE AT GUDIVADA (JUNIOR DIVISION)

O.S.No.191/2023

Between:

P.Srimannarayana, S/o.Raghuramaiah, Hindu, aged 82 years, Director/Principal, Viswabharathi Vidyanikethan, Rajendra nagar, Gudivada, Gudivada J.C.J.C. ...Plaintiff

And

G.V.Koteswararao, S/o. Adinarayana, Hindu, Aged 35 years, Employee, Ananthavaram Post, Yeddanapudi Mandal, Prakasam District, Yaddanapudi J.C.J.C. Mobile No.9000850330. ...Defendant.

పై నెంబరు దావాలో Defendant కు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకోనందున పేపర్ ప్రకటన ద్వారా సమన్లు అమలు జరుపుటకు శ్రీ కోర్టువారు ఉత్తర్వులు ఇచ్చియున్నందున ఇందు మూలముగా తెలియజేయటమైనది. కావున పై నెంబరు దావాలోని Defendant **ది.23-09-2024** వ తేదీన ఉదయం 10-30గంటలకు కోర్టువారి ఎదుట స్వయముగా గాని, మీ తరుపున న్యాయవాది గాని, హాజరై ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల పై నెంబరు దావా పరోక్షముగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:23-09-2024

ఇట్లు

శ్రీ జి.యల్.యన్.వి.అప్పాజి. బి.కామ్.,బి.యల్.

వాది తరపు న్యాయవాది,

గుడివాడ, సెల్ నెం.9849184283.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT NELLORE

(Application for reference of a Dispute)

DISPUTE NO. 99 of 2023

Between:

M/s. Kapil Chits (Kosta) Pvt.Ltd., ...Disputant.

Vs

Mr.Moghal Sham Shuddin Baig, And Others ...Opponents

Notice to Opponents 1 To 5

1) Mr. Moghal Sham Shuddin Baig S/o. Ismail Baig, Aged about 51 Years, R/Q D.NO-41-1/18-1, 1't Line, Radha Nagar, Krishnalanka, Vijayawada. Krishna Dist.

2) Mr. Korra. Srihari S/o. Bhikshulu, Aged about 56 Yearso Occ: Loco Pilot, SCR Railwar,.R/o D.NO-20-3-5 tk, Sai Durga Tower, Ayodyanagar, Vijayawada. Krishna Dist.

3) Mr. Shaik. Baji S/o.Khader Sahetr, Aged about 44Years, Occ: Asst Loco Pilot, Vijayawada"R/o 42-8-18, Bblock no-2, Ajith Singh nagar, Vijayawada. Krishna Dist.

4) Mr. Shaik. Saleemsha S/o.Baji Aged about 47 Years,C) cc: Asst Loco Pilot, SCR Raitwar' "R/o Kolakaluru (v), Tenali (m), Guntur Dist.

5) Mr. Moghal.Ismail Baig S/o. Yaqub Baig, Aged about 45 Years, filo D.Nb-41-1/18-t, 1 Line, Radha Nagar, Krishnalanka, Vijayawada Krishna Dist.

పై నెంబరున Disputant మీ మీద చిట్ బాకీ మొత్తము రాబట్టుకొనుటకు పైన తెలిపిన డి.ఆర్. ఆఫీస్ మీకు డి.సి.పి No **99 /2023** నోటీసు నిమిత్తము తేది **01-10-2024** వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **11:00** గం. లకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పైన తెలిపిన డి.ఆర్. ఆఫీస్లో హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలసినది, లేని యెడల మీ పరోక్షమున తీర్మానించడమైనది.

(By order of the Honourable Deputy Registrar)

వాయిదా తేది : 01-10-2024 Advocate Nellore.

ఇసుక బుకింగ్‌పై సచివాలయ సిబ్బందికి శిక్షణ : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)
ఇసుక ఆన్లైన్ బుకింగ్ విధానంపై గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డికె బాలాజీ అధికారులను ఆదేశించారు.జిల్లా స్థాయి శాండ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బుధవారం కలెక్టరేట్లో మినీ కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇసుక ఆన్లైన్ బుకింగ్ విధానం అమలు చేయనున్నదని, ఇందుకు సంబంధించి ఆన్లైన్ పోర్టల్ రేపు ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారని తెలిపారు. గ్రామ వార్డు సచివాలయాలలో కూడా ఇసుక బుకింగ్ సౌకర్యం ప్రభుత్వం కల్పిస్తున్నదని, ఇందుకోసం గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందికి ఇసుక ఆన్లైన్ బుకింగ్ విధానంపై శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో

మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

ప్రస్తుతం అమలులో ఉన్న 8 మాన్యువల్ ఇసుక రీచ్ ల అనుమతులు ఫిబ్రవరిలో ముగుస్తున్నందున, జిల్లాలో ఇసుక కొరత ఏర్పడకుండా, రెవెన్యూ, మైన్స్ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి కొత్త మాన్యువల్ రీచ్ లు ముందుగానే గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. ఉన్న వాటిని సెమి మాన్యువల్ రీచ్లుగా కన్వర్ట్ చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక వినియోగదారులకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవడానికి సాధ్యమైనంతవరకు ఒక్కొక్క రీచ్ పరిధిలో ఒక్కొక్క స్టాక్ యార్డ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. తద్వారా వాటి నిర్వహణ సులభం అవుతుందని, వినియోగదారులకు వారి సమీపంలోనే ఇసుక లభ్యం అవుతుందన్నారు. ఇసుక ఆన్లైన్ విధానంలో గ్రీవెన్స్ పరిష్కరించడానికి ఒక ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డిటిసి పురేంద్ర, జిల్లా భూగర్భ జలవనరుల శాఖ అధికారి విజయవర్ధన్ రావు, డిపిఓ ఎస్ వి. నాగేశ్వర నాయక్, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి టి. శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జెసిబి, ఆరు ట్రాక్టర్లు పట్టివేత

ప్రజాశక్తి-గన్నవరం: పోలవరం కుడి కాలువ గట్టు మీద ఉన్న మట్టిని దొంగతనంగా రవాణా చేస్తున్నందుకు ఒక జేసీబీ, ఆరు ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు హనుమాన్ జంక్షన్ సిఐ కెవివి సత్యనారాయణ తెలిపారు. తెంపల్లి గ్రామానికి చెందిన కొలుసు సాంబయ్య తన జేసీబీ తో, బల్లిపర్రు గ్రామ శివారున గల పోలవరం

కుడి కాలువ గట్టు పై ఎటువంటి అనుమతులు తీసుకోకుండా దొంగతనంగా మట్టి తవ్వకాలు చేస్తున్నాడు. ఇరిగేషన్ ఎఇ కౌశిక్, గ్రామ రెవెన్యూ అధికారులతో కలిసి దాడులు నిర్వహించి జేసీబీ తో మట్టి రవాణా చేస్తున్న ఆరు ట్రాక్టర్ల ను కూడా పట్టుకున్నట్లు తెలిపారు. ఆత్కూరు సిఐ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు. గత కొంతకాలంగా పోలవరం గట్టును కొంత మంది ప్రొక్లైన్ యజమానులు అర్ధరాత్రి వేళలో రహస్యంగా మట్టి తవ్వకాలు చేసి అమ్ముకొని జేబులు నింపుకుంటున్న విషయం అందరికీ తెలిసిందే. తెంపల్లి గ్రామంలో ప్రొక్లైన్ కొనుగోలు చేసిన కొంతమంది ఈ విధంగా తవ్వకాలు చేస్తున్నట్లుగా గ్రామస్తులు చెబుతున్నారు. ఈ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు వినతి

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక నెహ్రూచౌక్ సందు డా. భీమ్ రావ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు బుధవారం స్థానిక రాజేంద్రనగర్‌లోని ఆయన స్వగృహంలో దళిత సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దారం కరుణాకర్, దారం ఉపేంద్ర, పెయ్యల సురేష్, చింతా నాని, వరిగంజి రామకృష్ణ, దేశమాల శేఖర్ బాబు, టైలర్ జోషి, బొడ్డు జయరాజు, బట్టు రవికుమార్, పోతుల తారక రామ ప్రసాద్, బత్తుల భూషణం, దోమతోటి రాజు, మొగనాటి సంజయ్, గంటా అంబేద్కర్, జక్కుల రంగబాబు తదితరులు పాల్గొన్నారు.

బాధితులను ఆదుకునేలా నష్టపరిహారం : మండలి

ప్రజాశక్తి-ఘంటసాల: వరద నేపథ్యంలో బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీపై అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఘంటసాలలో ఆయన మీడియాతో మాట్లాడుతూ చరిత్రలో కనివినీ ఎరుగని స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం వరద బాధితులకు సహాయ ప్యాకేజీ ప్రకటించిందన్నారు. దెబ్బతిన్న ఇళ్లకు, అన్ని రకాల పంటలకు పెద్దఎత్తున పరిహారం ప్రకటించటం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నష్టంలో ఉన్న బాధితులకు, రైతులకు ఉపశమనం కలిగించిందన్నారు. పంట నష్టంతో ఆందోళనలో ఉన్న రైతులకు న్యాయం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

పరిహారం ఇవ్వకుండా డ్రైనేజీ పనులు

పనులను అడ్డుకున్న బాధితులు

ప్రజాశక్తి-కంకిపాడు
తాడిగడప మున్సిపాలిటీలోని తాడిగడప గ్రామం శ్రీనివాస్ నగర్ కట్ట దగ్గర పట్టా భూమి నుంచి లిమ్రా కాలనీ వారికి ఇళ్ల మధ్యలో నుంచి డ్రైనేజీ పనులు ప్రారంభించారు. దీని వల్ల ఎనిమిది కుటుంబాల వరకు నష్టపోతుండటంతో సిపిఎం ఆధ్వర్యంలో బాధితులు పనులను బుధవారం అడ్డుకున్నారు. ఎమ్మెల్యే బోడే ప్రసాద్, కమిషనర్‌తో సిపిఎం నాయకులు మాట్లాడారు. బాధితులకు నష్టపరిహారం ఇచ్చేంత వరకు డ్రైనేజీ పనులు ఆపాలని కోరారు. ఇళ్ళు నష్టపోతున్న వారికి ఇంటి స్థలం ఇస్తామని, పాక్షికంగా నష్టపోతున్న వారికి నష్టపరిహారంగానీ, ఇల్లు మరమ్మతు చేస్తామని ఎమ్మెల్యే హామీనిచ్చారు. దీనిపై గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. ఒప్పందం పూర్తయ్యే వరకు పనులు

నిరసన తెలుపుతున్న బాధితులు

ఆపాలని డిమాండ్ చేశారు. దీనికి అధికారులు, పోలీసులు అంగీకరించి వెనుదిరిగి వెళ్లారు. అనంతరం కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ ఖాశీం, సిఐటియు మండల కార్యదర్శి త్రిమూర్తులు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు పిల్లి నరసింహారావు, షేక్ మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

పిడిఎస్ డిటి ప్రధాన్‌పై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ (గన్నవరం): బాపులపాడు మండల డీలర్లపై పిడిఎస్ డీటీ ప్రధాన్ చేస్తున్న వ్యాఖ్యలను, దాడులను ఖండిస్తున్నామని బాపులపాడు మండల అసోసియేషన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం బాపులపాడు తహశీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్నేపల్లి శేఖర్, కమిటీ మెంబర్లు మాట్లాడుతూ పిడిఎస్ డిటిగా ప్రధాన్ బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి నెల మామూళ్లు ఇవ్వాలని డీలర్ల పై ఒత్తిడి తీసుకొచ్చేవారని, దీనిపై మండల అధ్యక్షుడు తిరస్కరించలేక కాలయాపన చేస్తూ ఉండటంతో డీలర్ల మధ్య చీలికలు సృష్టించారన్నారు. అమాయకమైన ఇద్దరు మహిళా డీలర్ల పై కక్షపూరితంగా 6ఎ కేసులు నమోదు చేశారన్నారు. ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారనే కారణంతో డీలర్ల అధ్యక్షుడు శేఖర్‌పై డీటీ ఆగ్రహం వ్యక్తం చేశారని, అంతు చూస్తానంటూ బెదిరిస్తున్నారని తెలిపారు. ఉన్నతాధికారులు కలుగజేసుకుని తమకు న్యాయం చేయాలని డీలర్లు కోరారు. ఈ కార్యక్రమంలో మండల అసోసియేషన్ కార్యదర్శి కగ్గ గాంధీ, జిల్లా ఉపాధ్యక్షుడు ధారావతు హరికృష్ణ, కమిటీ మెంబర్లు ఆకునూరి మాణిక్యాలరావు, మాతంగి కిషోర్, నల్ల పార్వతి తదితరులు పాల్గొన్నారు.

వాడపల్లికి ప్రత్యేక బస్సు

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ ఆర్టీసీ డిపో నుండి ప్రతి శనివారం ఉదయం నాలుగు గంటలకు ప్రసిద్ధ వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయానికి స్పెషల్ బస్సు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ కె.హనుమంతరావు తెలిపారు.బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వాడపల్లితో పాటు పెనుగొండ వాసవి అమ్మవారి దేవాలయం కూడా సందర్శించే విధంగా ఈ బస్సు అవనిగడ్డ నుండి మచిలీపట్నం బంటుమిల్లి మీదుగా వాడపల్లి వెళ్లి తిరిగి మధ్యాహ్నం 12 గంటలకు బయలుదేరి రాత్రి 7 గంటలకు అవనిగడ్డకు చేరుతుందని చెప్పారు. ఈ అవకాశాన్ని యాత్రికులు వినియోగించుకోవాలని కోరారు.

ఉచిత హోమియోపతి వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఘంటసాల: శ్రీకాకుళం గ్రామంలో గుడివాడకు చెందిన గురురాజు హోమియోపతి హాస్పిటల్ వారిచే తాడికొండ చిన్న, జనసేన యువత మరియు గ్రామస్తుల సహకారంతో ఉచిత వైద్య శిబిరం ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో బుధవారం నిర్వహించారు. ఇటీవల మరణించిన పూల శ్యాంసుందర్ జ్ఞాపకార్థంగా

ప్రతి నెల మూడోవ బుధవారం ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహులు తెలిపారు. ఈ సందర్భంగా నవత రాంబాబు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం గాదె వెంకటేశ్వరరావు వంద మందికి అన్నదానం ఏర్పాటు చేశారు.

ఎంపి బాలశౌరి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-పెడన: పట్టణ, రూరల్ ప్రాంతాల్లో ఎంపీ వల్లభనేని బాలశౌరి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ నాయకులు కునపరెడ్డి రంగయ్య నాయుడు ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని కాపులు వీధి, మండల పరిధిలోని బల్లిపర్రు, పెనుమల్లి, నడుపూరు, ఉరివి, చేవెంద్ర, ఉప్పలకలవగుంట పలు గ్రామాల్లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాలశౌరి, జనసేన పార్టీ అభిమానులు పాల్గొని కేకులను కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గోపిశెట్టి కుటుంబరావు, నిమ్మగడ్డ నాని, కునపరెడ్డి పవన్, వరుదు రామకృష్ణ పాల్గొన్నారు. **గుడివాడ:** జనసేన, తెలుగుదేశం పార్టీల ఆధ్వర్యంలో కొత్త మున్సిపల్ కార్యాలయ సెంటర్లో జరిగిన వేడుకల్లో జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నేత కామేపల్లి తులసిబాబు, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబులు కేకును కట్ చేసి పంపిణీ చేశారు. జనసేన పార్టీ నాయకులు కోయిలాపురాము, పండ్ల వర్తక సంఘం అధ్యక్షుడు గోకరకొండ బలరాం ఆధ్వర్యంలో ఎంపీ వల్లభనేని బాలశౌరి పుట్టినరోజు సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో జరిగిన వేడుకల్లో కోయిలాపు రాము, బలరామ్, టిడిపి జనసేన పార్టీలో నేతలతో కలిసి జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నేత కామేపల్లి తులసి బాబు పుట్టినరోజు కేక్ కట్ చేశారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ, ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కలు నాటారు. **మచిలీపట్నం రూరల్:** మచిలీపట్నం ఎంపి వల్లభనేని బాలశౌరి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ ఆధ్వర్యంలో మచిలీపట్నం కార్యాలయంలో కేక్ కటింగ్ చేసి బాలశౌరి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పార్లమెంట్ కార్యాలయంలో కేక్ కటింగ్ నిర్వహించి పట్టణంలో ర్యాలీ చేపట్టి కోనేరు సెంటర్లో కేకును కట్ చేశారు. అనంతరం జనసేన పార్టీ మచిలీపట్నం కార్యాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి పేదలకు అన్నదానం చేశారు. **గుడ్లవల్లేరు:** ఎంపి బాలశౌరి జన్మదిన వేడుకలు స్థానిక బస్టాండ్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన

బందరులో...

పార్టీ నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, పేర్ని జగన్, టిడిపి పార్టీ నాయకులు ఈడే మోహన్, పెన్నేరు రమేష్, తదితరులు పాల్గొన్నారు. **గన్నవరం:** నున్న గ్రామంలో మదర్ థెరిస్సా మానసిక వికలాంగుల పాఠశాలలో కేక్ కట్ చేసి ఉదయం అల్పాహారాన్ని, పండ్లను అందించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ రూరల్ మండలం జనసేన పార్టీ అధ్యక్షులు పొదిలి దుర్గారావు, పసుపులేటి భాస్కర్, కోలా సతీష్, యుగంధర్, పెంకల సుకన్య, కోట ఉమామహేశ్వరి పాల్గొన్నారు. **అవనిగడ్డ:** అవనిగడ్డలో గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రాం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మత్తి శ్రీనివాసరావు, గుడివాడ శేషుబాబు, తుంగల నరేష్ పాల్గొన్నారు.

అభిషేక్‌కు గార్డ్ ఆఫ్ హానర్‌లో ద్వితీయ స్థానం

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్: కృష్ణా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీలో చదువుకుంటున్న 5 మంది ఎన్‌సిసి విద్యార్థులు 16 ఆంధ్రా బెటాలియన్ తరపున ఏలూరులో జరిగిన రిపబ్లిక్ డే గ్రూప్ సెలక్షన్ క్యాంపుకు హాజరయ్యారు. ఈ క్యాంపు పది రోజులు జరగగా విద్యార్థులను వివిధ రకాలుగా విభజించి శిక్షణ ఇచ్చారు. ఆ క్యాంపులో ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ గ్రూప్‌కి సంబంధించిన వివిధ కళాశాలకు చెందిన 320 మంది ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొనగా వారిలో కృష్ణ విశ్వ విద్యాలయం నుండి హాజరైన వారిలో ఉత్తమ యూనిట్ సీనియర్‌గా, గార్డ్ ఆఫ్ హానర్ లో ఎం.బాబీ అభిషేక్ ద్వితీయ స్థానమును కైవసం చేసుకున్నట్లు అసోసియేట్ ఎన్‌సిసి అధికారి ఎల్‌టి డాక్టర్ డి.రామశేఖరరెడ్డి తెలిపారు. శిబిరం నుండి వచ్చిన బాబీ అభిషేక్‌ను డా.ఆర్.విజయకుమారి, అసోసియేట్ ఎన్‌సిసి అధికారి ఎల్‌టి డాక్టర్ డి.రామశేఖరరెడ్డి అభినందించారు.

గ్రంథాలయానికి కుర్చీలు బహూకరణ

విజయవాడ : సత్యనారాయణపురం చిత్త రంజన్ గ్రేడ్-2 శాఖ గ్రంథాలయానికి రూ.18వేల విలువైన 20 కుర్చీలు బహూకరించారు. గ్రంథాలయంలో రిఫరెన్స్ సెక్షన్ ఉపయోగించుకొనే గ్రంథాలయ పాఠకుల ఉపయోగం నిమిత్తం తలారి వేణుగోపాల్, రిటైర్డ్ ఒఎన్‌జిసి జనరల్ మేనేజర్ బహూకరించారు. గ్రంథాలయ అధికారి పి.సంపత్ కుమార్‌కు వీటిని అందజేశారు. కుర్చీల దాతలు వేణుగోపాల్ గ్రంథాలయ పాఠకులనుద్దేశించి మాట్లాడుతూ గతంలో తాను కూడా గ్రంథాలయ పాఠకుడినని, గ్రంథాలయంలో చదువుకున్న పాత రోజులను గుర్తు చేసుకున్నారు. మీరుకూడా గ్రంథాలయాలను ఉపయోగించుకొని మంచి ఉద్యోగాలు సంపాదించుకొని ఉన్నతస్థానాలు అధిరోహం చాలని అన్నారు. గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ గ్రంథాలయాలు భవితకు బాటలు వేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ బాల్య స్నేహితులు ఎన్ఎస్‌సి రంగనాథాచారి రిటైర్డ్ ఆర్.ఎమ్ ఫార్మాస్యూటికల్ మహారా ల్యాబ్, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

ర్యాలీ ప్రారంభిస్తున్న దృశ్యం

బిందెలతో విద్యార్థుల ర్యాలీ

విజయవాడ : సత్యనారాయణపురంలోని ఎకెటిపి ఉన్నత పాఠశాలలో హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ ద్వారా నడపబడుతున్న నేషనల్ గ్రీన్ కార్ప్స్ – ఈకో క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి పర్యవేక్షణ దినోత్సవం ఘనంగా జరిగింది. ప్రధానోపాధ్యాయులు సంగిశెట్టి శ్రీనివాసరావు పచ్చ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు బిందెలతో పాల్గొనడం ఆకర్షణగా నిలిచింది. ఈ ర్యాలీలో దాదాపు 300 మంది విద్యార్థులు పాల్గొని వీధుల్లో తిరిగారు. హ్యాపీ లైఫ్ ఫౌండర్, గౌరవాధ్యక్షులైన డాక్టర్ శ్రీనివాసరావు, జీవశాస్త్ర ఉపాధ్యాయులైన సిహెచ్.శివ మాట్లాడుతూ నీటి ఆవశ్యకత, ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ మధ్య బుడమేరు పొంగటం వల్ల చుట్టూ ఎంతో నీరున్నా వాడుకోవడానికి పనికి రావని, ఉన్న కొద్దిపాటి నీటిని జాగ్రత్తగా, పొదుపుగా వాడుకోవాలని విద్యార్థులకు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో చలపతిరావు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వరద బాధితులకు అండగా ఉండాలి

బాధితులకు పంపిణీ చేస్తున్న చీరలు, బియ్యం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇటీవల వరదలతో ఇబ్బందులు పడ్డ బాధిత కుటుంబాలకు అందరూ అండగా ఉండాలని హిందూ హైస్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల యుజిసి ఉమెన్స్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో ఇన్నర్‌వీల్ క్లబ్ వరద ప్రభావిత గ్రామమైన అంబాపురం కుటుంబాలకు బియ్యం, చీరలు పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాన్ని ప్రారంభించిన డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ ఇటీవల సంభవించిన వరదలు లక్షలాది మంది ప్రజలను తీవ్రంగా అతలాకుతలం చేసిందన్నారు. కేబీఎన్ కళాశాల ఇన్నర్‌వీల్ క్లబ్ సౌజన్యంతో అంబాపురంలోని కొన్ని కుటుంబాలకు బియ్యం, చీరలు పంపిణీ చేయటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జి కృష్ణవేణి, స్టడీ సెంటర్ కన్వీనర్ వీ శైలజ, ఇన్నర్‌వీల్ క్లబ్ బాధ్యులు కరమ్‌కౌర్, క్రీడా విభాగాధిపతి డీ హేమచంద్రరావు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి - విస్సన్నపేట : స్థానిక పుట్రేల రోడ్డులోని లైన్స్ క్లబ్ మల్టీ కమ్యూనిటీ హాల్‌లో వీర్ల.కిరణ్ అధ్యక్షతన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం సాయంత్రం 3 గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పుట్టగుంట హెల్త్ ఫౌండేషన్, ఆంధ్ర హాస్పటల్, స్థానిక లలితా సూపర్ మార్కెట్ యాజమాన్యం లయన్ మాచిన మురళీకృష్ణ, లయన్ కె.రామకృష్ణ (లలిత), మాచిన.దుర్గా రామ్మోహన్ విస్సన్నపేట తోడ్పాటుతో ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. పుట్టగుంట.వెంకట సతీష్ కుమార్(మాజీ జిల్లా లయన్స్ క్లబ్ అధ్యక్షులు, ప్రముఖ పారిశ్రామిక) వేత్త,గౌరవ అతిథులుగా లయన్స్ ఎన్వీ వెంకటేశ్వరరావు (ఎం.జె.ఎఫ్ జిల్లా అంబాసిడర్), లయన్ అచ్యుతబాబు కామినేని(డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ ఆఫ్ డయాబెటిస్ క్యాంపు),లయన్ రేగళ్ల.వెంకటరెడ్డి (రీజియన్ చైర్ పర్సన్) పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో 5 వేల రూపాయల విలువగల ఉచిత వైద్య పరీక్షలు టు.డి.ఎకో పరీక్ష, కిడ్నీ స్కానింగ్, కంటి సంబంధిత పరీక్షలు, దంత సంబంధిత పరీక్షలు నిర్వహించారు. లయన్ జాన్ బాబు(గవర్నర్ ఏరియా రిప్రజెంటివ్), క్యాంపు చైర్ పర్సన్స్‌గా లయన్ సీతా రెడ్డి,లయన్ పల్లెపాము లక్ష్మయ్య, లయన్ డాక్టర్ శ్రీనివాసరావు, లయన్ ముంగా జయరాజు, లయన్ జె.టి.రాజేంద్రప్రసాద్, సునీల్, ఆర్యవైశ్య విస్సన్నపేట మండల అధ్యక్షులు కంభంపాటి బద్రీనాథ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివిఎన్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రథమ చికిత్సక్' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : సమాజంలో గొప్ప వారిగా గుర్తింపు పొందిన చాలామంది పేదరికం నుండి ఉన్నత స్థాయికి చేరుకున్నారని కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి రామ్నాథ్ ఠాగూర్ వ్యాఖ్యానించారు. బుధవారం బెంగళూరులోని రాష్ట్ర ప్రభుత్వం కుమారకృప స్టేట్ గెస్ట్‌హౌస్‌లో బిసిల గెట్ టుగెదర్ కార్యక్రమంలో విజయవాడకు చెందిన సీనియర్ పాత్రికేయులు అన్నవరపు బ్రహ్మయ్య రాసిన తొలి వైద్యులు పుస్తకం హిందీ అనువాదం 'ప్రథమ చికిత్సక్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు. లాల్ బహదూర్ శాస్త్రి, కర్పూర ఠాగూర్ వంటి వారే కాకుండా ప్రస్తుత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము కూడా పేదరికం నుండి ఉన్నత స్థాయి చేరుకున్న వారిని చెప్పారు. బెంగళూరు సవిత సమాజానికి చెందిన శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత అన్నవరపు బ్రహ్మయ్య తో పాటు సవిత సమాజానికి చెందిన రాజన్, రమణ, ఆంధ్రప్రదేశ్‌కి చెందిన బీసీ నేతలు మల్యాపురం కనకారావు, తుళ్లూరు సూరిబాబు పాల్గొన్నారు.

ప్రథమ చికిత్సక్ పుస్తకావిష్కరణ దృశ్యం

కాంగ్రెస్ నాయకుడు వెంకటేశ్వరరావు మృతి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొర్రా వెంకటేశ్వరావు బుధవారం తెల్లవారుజామున మృతిచెం దారు. అందరికీ ఆప్తులుగా, కొండపల్లి అభివృద్ధికి తన వంతు కృషి చేశారు. వెంకటేశ్వరావు కాంగ్రెస్ పార్టీలో ఉంటూ 50 సంవత్సరాలు పైబడి విశేష సేవలు అందించారు. కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులుగా, జిల్లా పరిషత్ సభ్యునిగా అనేకమైన పదవుల్లో గతంలో సేవలందించారు. ఎంఎల్‌వి వసంత వెంకట కృష్ణ ప్రసాదు, ప్రముఖులు, పలు పార్టీల నాయకులు కొండపల్లి గ్రామస్తులు నివాళులర్పించారు. వెంకటేశ్వరరావుకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు, పెద్ద కుమారుడు బొర్రా కిరణ్ కుమార్ ప్రస్తుతం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఉంటూ, మైలవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఉన్నారు. రెండో కుమారుడు బొర్రా క్రాంతి కుమార్ కాంట్రాక్టర్‌గా కొనసాగు తున్నారు. బొర్రా వెంకటేశ్వరరావు అంతిమయాత్ర బుధవారం మధ్యాహ్నం నిర్వహించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

వెంకటేశ్వరరావుకు నివాళులర్పిస్తున్న షర్మిల

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సందర్శన

బొర్రా వెంకటేశ్వరరావు మృతదేహాన్ని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సందర్శించారు. కొండపల్లిలోని ఆయన నివాసంలో కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

చౌక బియ్యం పక్కదారి

ప్రజాశక్తి - మైలవరం : పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం కాస్త దొడ్డి దారిన నల్ల బజారుకు తరలిపోతుంది. అధికారుల పర్యవేక్షణ కొరవడి ప్రభుత్వ లక్ష్యం నీరు కారుతోంది. సౌక డిపోలో నుంచి బస్తాలకు బస్తాలు మార్కెట్‌కు తరలిపోతున్నాయి. ఇటీవల మైలవరం నియోజకవర్గం ఇబ్రహీంపట్నం, మైలవరం పోలీస్ స్టేషన్‌కు కూత వేటు దూరంలో పోలీసులు స్వాధీనం చేసుకున్న 200 బస్తాల బియ్యం, బుధవారం రాత్రి జి.కొండూరు మండలం వెలగలేరు గ్రామం, తిరువూరు నియోజకవర్గంలో ఏడున్నర టన్నులు రేషన్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పట్టుకున్నారు. దీన్ని బట్టి అక్రమార్కులు యదేచ్ఛగా రేషన్ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. కొద్ది నెలల క్రితం కొండపల్లి, మైలవరం మండలం పరిధి వెల్వడం గ్రామంలో రేషన్ దందాకు కొంతమంది అక్రమార్కులు తెర లేపారు. ఆ గ్రామానికి చెందిన ఒకరిపై గతంలో నాలుగైదు సార్లు పైగానే కేసులు నమోదు చేయటంతో పాటు ఫైన్ కూడా వేశారు. మైలవరం నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం, జి.కొండూరు, మైలవరం, రెడ్డిగూడెం మండలాల నుంచి భారీగా రేషన్ బియ్యం హనుమాన్ జంక్షన్, ఏలూరు తదితర ప్రాంతాలకు తరలుతున్నాయి.

మైలవరంలో ఒక మిల్లు వద్ద నిల్వ చేసిన రేషన్ బియ్యం బస్తాలు

మామూళ్ల మత్తులో అధికారులు : రేషన్ షాపులను తనిఖీ చేస్తున్న రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులు డీలర్ల వద్ద మామూళ్లకు అలవాటు పడినట్లు విమర్శలు వస్తున్నాయి.

డీలర్ల చేతివాటం : మైలవరం మండలంలో 44 చౌక ధరల దుకాణాల ద్వారా 22,460 మందికి 320.000 మెట్రిక్ టన్నులు, రెడ్డిగూడెం మండలంలో29 చౌకధరల దుకాణాల ద్వారా 15,800 రేషన్ కార్డుదారులకు 285.04 టన్నుల బియ్యాన్ని ప్రభుత్వం అందజేస్తుంది. అధికారుల అలుసు చూసుకొని డీలర్లు పంపిణీలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. దీంట్లో కూడా కొంతమంది డీలర్లు తమ చేతివాటాన్ని ప్రదర్శించారని బహిరంగంగానే విమర్శలు వచ్చాయి. తూకంలో కూడా డీలర్లు చేతివాటం ప్రదర్శిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు.

వృథాగా తాగునీరు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని బ్రాహ్మణ వీధిలో పైపులైన్ లీకేజీ కారణంగా మంచినీరు వృథాగా పోతుంది. వారం రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నా పట్టించుకున్న నాథుడు లేడని స్థానికులు చెబుతున్నారు. వివరాల్లోకి వెళ్తే నిత్యం రద్దీగా ఉండే బ్రాహ్మణ వీధి బి.కె.కాంప్లెక్స్ ఎదురు రోడ్డుపై పైపులైన్ లీకేజీ కావటంతో మంచినీరు పోతున్నాయి. నీరు వృథాగా పోతున్నా పట్టించుకున్నవారు లేరని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా వాటర్ వర్క్స్ (మంచినీటి) విభాగం అధికారులు పైపులైన్ లీకేజీకి మరమ్మతులు చేసి వృథాగా పోతున్న మంచినీటిని అరికట్టాలని కోరుతున్నారు.

నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి - భవానీపురం : వరద బాధితులకు శాసనమండలి పక్ష నేత బొత్స సత్య నారాయణ పర్యవేక్షణలో నిత్యావసరాలు పంపిణీ చేశారు. బుధవారం వైసిపి ఆధ్వర్యంలో 40వ డివిజన్‌లో ముంపు బాధితులను స్థానిక కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయ రెడ్డితో కలిసి భవానీపురం కర కట్ట కింద ప్రాంతంలోని ప్రతి ఇంటిని సందర్శించి బాధితులను పరామర్శించారు. నిత్యావస రాలను పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ షేక్ ఆసిఫ్, స్థానిక కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయ రెడ్డి పంపిణీ చేశారు. ఆసిఫ్ మాట్లాడుతూ వరదల వల్ల తీవ్రంగా నష్టపోయిన బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర ఎస్‌సి సెల్ అధ్యక్షులు భూదాల శ్రీనివాసరావు, స్థానిక నాయకులు పోతిరెడ్డి సుబ్బారెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి, రోసిరెడ్డి, ఎండి అప్సర్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గిరి ప్రదక్షిణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దేవస్థానం ఆధ్వర్యంలో బుధవారం పౌర్ణమి సందర్భంగా వైభవోపేతంగా దుర్గమ్మ గిరి ప్రదక్షిణ కార్యక్రమం జరిగింది. ఆలయ వైదిక సిబ్బందిచే బుధవారం ఉదయం పలు కార్యక్రమాలు ఆలయ ఇఒ కె.ఎస్.రామారావు గిరిప్రదక్షిణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఆలయ అధికారులు, సిబ్బంది, యాత్రికులు విశేషంగా పాల్గొన్నారు. గిరిప్రదక్షిణ కార్యక్రమం శ్రీ కామధేను అమ్మవారి ఆలయము, కుమ్మరిపాలెం సెంటర్, నాలుగు స్తంబాల సెంటర్, సితార, కబేళా, పాల ఫ్యాక్టరీ, చిట్టి నగర్, కొత్తపేట, నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి, ఘాట్ రోడ్ మీదుగా డప్పులు, బేతాల నత్యాలు తదితర సాంస్కృతిక కార్యక్రమాల నడుమ తిరిగి ఆలయానికి చేరుకున్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - భవానీపురం : ఇటీవల వరద ముంపు ప్రాంతాల్లో వరద సహాయక చర్యలు చేపడుతూ గుండెపోటుకి గురైన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త కిలాని దుర్గారావు అకాల మరణానికి చింతిస్తూ మాజీ ఎమ్మెల్యే బుద్దా వెంకన్న ఆదేశాల మేరకు రూ. 50 వేలు ఆర్థిక సహాయాన్ని పశ్చిమ నియోజకవర్గ టిఎన్‌టియుసి గౌరవాధ్యక్షులు కాండ్రేగుల రవీంద్ర చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకి బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం 44వ డివిజన్ అధ్యక్షులు బొడ్డపల్లి శ్రీనివాసరావు, తెలుగుదేశం సీనియర్ నాయకులు కామా దేవరాజ్, పునుగుపాటి చిన్న సుబ్బయ్య, పత్తి నాగేశ్వరరావు, రేగళ్ల లక్ష్మణరావు, పాల్గొన్నారు.

పరిశుభ్రతపై అవగాహనా ర్యాలీలు

గుడివాడలో...

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ (గన్నవరం)

బాపులపాడు మండలం బండారుగూడెం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీనివాసరావు డిజిటల్ అసిస్టెంట్ జ్యోతి, విఆర్ఓ తదితరులు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు పాల్గొన్నారు. **ఉయ్యూరు:** పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరూ బాధ్యతగా గుర్తెరిగి ఆరోగ్య వంతులుగా జీవించేందుకు కృషి చేయాలని ఉయ్యూరు నగరపంచాయతీ కమిషనర్ పి.వెంకటేశ్వరరావు, మండల తహసీల్దార్ ఎం. సురేశ్ కుమార్ అన్నారు. స్వచ్ఛతా హీ సేవ పక్షోత్సవాల సందర్భంగా బుధవారం నగరపంచాయతీ ఆధ్వర్యంలో ప్రధానసెంటర్లో విద్యార్థులు, ఉద్యోగులతో మానవహారం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా పర్యావ రణ పరిరక్షణ, పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ ప్లకార్డులు చేతబూని ప్రధాన రహదారిలో ప్రదర్శన చేపట్టారు. జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం జోత్స్నాదేవి, పీఈటీ రమణ, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు:** స్వచ్ఛత హి సేవ కార్యక్రమం లో భాగంగా బుధవారం మండల కేంద్రమైన గుడ్లవల్లేరులో స్వచ్ఛత ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో డి కృష్ణవేణి మాట్లాడుతూ నీటి నిల్వలు ఉన్న చోట బ్లీచింగ్ చల్లించుట, దోమల నివారణకు గ్రామ వీధుల్లో మలాథిన్ ద్రావణాన్ని పిచికారి చేయడం జరిగిందని అన్నారు. అలాగే పారిశుధ్య కార్మికుల వైద్య పరీక్షలు నిర్వహించి విశ్వదరాలు ప్రబల కొండ ఉండేందుకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఏజేయల్ నరసింహారావు, సచివాలయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. **గుడివాడ :** గుడివాడ పురపాలక సంఘం ఆధ్వర్యంలో బుధవారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పలు పాఠశాలల విద్యార్థులు, గుడివాడ సైక్లింగ్ క్లబ్ సభ్యులు, ఎన్డీఏ కూటమి పార్టీల నేతలు, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ర్యాలీకి టిడిపి నాయకులు కామేపల్లి తులసీబాబు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మున్సిపల్ కమీషనర్ జి.బాలసుబ్రహ్మణ్యంలు జెండా ఊపి ప్రారంభించారు. **అవనిగడ్డ:** ప్రతి గ్రామం స్వచ్ఛంగా మారినప్పుడే స్వచ్ఛభారత్ లక్ష్యం సహకారం అవుతుందని గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్ సూచించారు బుధవారం అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛతేహి సేవా కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థులు పురవీధుల్లో అవగాహన సైకిల్ ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీని పచ్చ జెండా ఊపి వెంకటరామ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం మరియాదేవి ఈవోపీఆర్డి బాలత్రిపుర సుందరి పంచాయతీ ఈవో తోట శ్రీనివాసరావు హెచ్ఎం జిఎన్ బి గోపాలభాను శ్రీకాంత్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉయ్యూరులో...

గుడ్లవల్లేరులో...

ఏచూరికి నివాళి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండలంలోని పెంజేంద్ర గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం సీతారాం ఏచూరికి ఘన నివాళులర్పించారు. ముందుగా ఏచూరి చిత్ర పటానికి వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు వీరాబత్తిన ఆదినారాయణ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల బాధ్యులు బి.వి.శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు పిడుగు దేవసహాయం పాల్గొన్నారు. **గుడివాడ రూరల్:** మోటూరు గ్రామంలో వ్యవసాయ ప్రాథమిక సహకార పరపతి సంఘం మాజీ ఛైర్మన్ ఇమ్మడి అశోక్ ఇంటి వద్ద బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోటూరు నాయకులు తుమ్మలచర్ల రామచంద్రరావు, గుడివాడ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి, గుల్లంకి సుబ్బయ్య, వడ్డీ శాస్త్రులు, గరికపాటి వీర వెంకట సాంబశివరావు, సేవకుల గోపీనాథ్, నీలం మురళీకృష్ణారెడ్డి, ప్రజానాట్యమండలి కళాకారులు పి వీరమ్మ పాల్గొన్నారు. **గుడివాడ:** సిపిఎం టిడ్కో కాలనీ కమిటీల ఆధ్వర్యంలో బి14, బి19 బ్లాక్ సెంటర్‌లో ఏచూరికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏచూరి చిత్రపటానికి షరీఫ్, వీరమ్మ పూలదండ వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి బసవ అరుణ, ఉపాధ్యక్షులు శివారాంప్రసాద్, అప్పలనాయుడు, సభ్యులు కృష్ణేటి లక్ష్మీ, వీర్ల విజయకుమారి, దండుగుల బుజ్జి, బి.వాణికుమారి, షైక్ వహీదాబీ, దాసరి దుర్గ తదితరులు పాల్గొన్నారు. **కంకిపాడు:** పొద్దుటూరు సిపిఎం శాఖ ఆధ్వర్యంలో ఏచూరి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఈడ కోటేశ్వరరావు, మండల కార్యదర్శి తాడంకి నరేష్, వక్కలగడ్డ శివశంకర్, మాధవరావు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినుల బస్‌పాస్‌లకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఉయ్యూరు: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థినుల బస్‌పాస్‌ల నిమిత్తం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన రూ.5 వేల ఆర్థిక సాయాన్ని బుధవారం ఆర్టీసీ సిబ్బందికి అసోసియేషన్ అధ్యక్షుడు అబ్దుల సత్తార్ అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు దూర ప్రాంతాల నుంచి పాఠశాలకు వచ్చేందుకు ఆర్టీసీ ఉచిత బస్‌పాస్‌లు అందచేస్తున్న నేపథ్యంలో అందుకు అవసరమైన మొత్తాన్ని అసోసియేషన్ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పూర్ణచంద్రరావు, బాపిరాజు, వెంకటేశ్వరరావు, బ్రహ్మేశ్వరరావు, పుల్లేశ్వరరావు, కోటేశ్వరరావు, ఆర్టీసీ ఉద్యోగులు శివన్నారాయణ పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

పెనమలూరు: యనమలకుదురు వడ్డెర కాలనీ, గ్యాస్ గోడౌన్, పెద్దపులిపాక ఎంపిఆర్ నగర్, జనతా కాలనీ, శ్రీనగర్ కాలనీల్లోని వరద బాధితులకు విజయవాడ బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ రోడ్డులో నివాసం ఉంటున్న సంఘ సేవకుడు, రిటైర్డ్ విద్యుత్ ఎస్ఇ ముసునూరి రామ్మోహన్‌రావు దంపతులు, కుటుంబ సభ్యులు 1200 కుటుంబాలకు ఒక చీర, ఒక దుప్పటి చొప్పున బుధవారం సిపిఎం సహకారంతో బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ ఖాశీం, సిఐటియు మండల కార్యదర్శి త్రిమూర్తులు, షేక్ మస్తాన్‌వలి, పాతాళ లక్ష్మి, వల్లిమ్మ, మాధవ తదితరులు పాల్గొన్నారు.

పశుగ్రాసం పంపిణీ

ప్రజాశక్తి-మోపిదేవి: బొబ్బర్లంకలో ఘంటసాల మండల టీడీపీ ఆధ్వర్యంలో బొబ్బర్లంక పాడి రైతులకు రెండున్నర ఎకరాల వరిగడ్డి పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూగజీవాల గురించి ఆలోచించి ఘంటసాల మండల టీడీపీ నాయకులు ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల చౌదరిబాబు, పరుచూరి సుభాష్ చంద్రబోస్, రావి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-కంకిపాడు: నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో పునాదిపాడు గ్రామ లోని గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరావు అధ్యక్షతన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మత్తు పదార్థాల నివారణపై అవగాహనా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కంకిపాడు ఎస్ఐ శ్రీను తాతాచార్యులు మాట్లాడుతూ మత్తు వదిలితేనే భవిష్యత్తు అన్నారు. మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దన్నారు. ఈ కార్యక్రమంలో నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కోఆర్డినేటర్స్ కె.ప్రియాంక, నజ్మా తదితరులు పాల్గొన్నారు.

ఉషారామలో బూట్ క్యాంపు ప్రారంభం

ప్రజాశక్తి-ఉంగుటూరు: అఖిల భారత సాంకేతిక విద్యామండలి మినిస్ట్రీస్ ఆఫ్ ఎడ్యుకేషన్, ఇన్నోవేషన్ సెల్ డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అండ్ లిటరసీ సంయుక్త ఆధ్వర్యంలో ఉషారామ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో రెండు రోజుల పాటు జరగనున్న బూట్ క్యాంపు బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా సీమెట్ స్టేట్ నోడల్ ఆఫీసర్ పిఎం సెట్ ఎపి వియన్ మస్తానయ్య మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆలోచనలకు పదును పెట్టడంతో పాటు కొత్త ఆవిష్కరణలకు ఊతం ఇచ్చేందుకు ఈ క్యాంపు దోహదపడుతుందన్నారు. స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్‌లో గెలుపొందిన విజేతలకు రూ.1.5 లక్షలు నగదు ప్రోత్సాహంతో పాటు వారి ఆవిష్కరణలకు పేటెంట్ హక్కు కల్పించడంతో పాటు అన్నిరకాల సహకారం అందిస్తామన్నారు. రాష్ట్రంలోని 794 పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ తరహాలో ఐడియా ల్యాబ్స్‌కు ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఐఎన్ భీమా, మిగేష్ వాద్వాన్, గౌరీ గోపీనాథ్ (వాద్వాని ఫౌండేషన్ రీసోర్స్ పర్సన్), డాక్టర్ ఎస్ ప్రసాద్ రాజు, కళాశాల ఛైర్మన్ సుంకర రామబ్రహ్మం, ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు లింగమూర్తి సంస్మరణ సభ

ప్రజాశక్తి-తోట్లవల్లూరు: ప్రముఖ పారిశ్రామికవేత్త, సుధీర్ టింబర్ డిపో వ్యవస్థాపకులు, రాష్ట్ర ఉత్తమ పారిశ్రామికవేత్త అవార్డు గ్రహీత నూకల లింగమూర్తి సంస్మరణ సభ గురువారం ఉదయం యాకమూరులోని నివాసం వద్ద నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. 1942 సంవత్సరంలో పామర్రు మండలం కురుమద్దాలి గ్రామంలో అతి సాధారణ కుటుంబంలో జన్మించిన లింగమూర్తి అత్యున్నత పారిశ్రామికవేత్తగా ఎదిగి వందల మందికి జీవనోపాధి కల్పించారు. సుధీర్ టింబర్ డిపో నెలకొల్పి తోట్లవల్లూరు మండలంలోని చిన్న గ్రామమైన యాకమూరు గ్రామానికి రాష్ట్రస్థాయి గుర్తింపు తెచ్చారు. స్థానిక పేదలకు తన డిపోలో పని కల్పించి జీవనోపాధి కల్పించారు. ఆపదలో ఉన్న ఎంతో మందికి తన వంతు సహాయ సహకారాలు అందించి ఆదుకున్నారు. లింగమూర్తికి నూకల వెంకట శేషగిరిరావు, వెంకట సాంబశివరావు ఇద్దరు కుమారులు, కుమార్తె శేషారత్నం ఉన్నారు. వారు కూడా లింగమూర్తి బాటలోనే నడుస్తూ సమాజంలోని పేదలకు చేయూతనివ్వడంతో పాటు లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

వరద బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-విజయవాడ : అజిత్‌సింగ్‌నగర్ ప్రాంతంలోని వరద బాధితులకు గన్నవరం ప్రాంతానికి చెందిన కొంతమంది తమవంతుగా సహాయాన్ని అందించటానికి శ్రీకారం చుట్టారు. కోన శ్రీనివాసరావు (గన్నవరం), ఉప్పులూరి రఘుకిరణ్, ఉప్పులూరి శాంతకుమారి (నెల్లూరు), వడ్లమూడి తేజ, సామినేని స్వప్న, ముమ్మనేని సాయిదీపిక్, వడ్లమూడి మాధురి, సగ్గుర్తి కీర్తి, యడవల్లి జయలక్ష్మి తదితరులు తమ వంతుగా ఆర్థిక సహాయం చేశారు. అజిత్‌సింగ్‌నగర్ డాబాకొట్లు ప్రాంతానికి చెందిన మసరకట్ల మోహన్ దంపతులకు రూ.9 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కృష్ణలంక భూపేష్‌గుప్తా నగర్‌కు చెందిన బత్తుల వెంకటప్రసాద్‌కు రూ.3 వేలు అందజేశారు. రూ.2 వేలు విలువైన నిత్యావసర సరుకులు కూడా పంపిణీ చేశారు. ఆయా ప్రాంతాల్లోని బాధితులకు ఆహార పొట్లాలు, వాటర్ బాటిళ్లు, బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు.

నేడు డయల్ యువర్ డిఎం

ప్రజాశక్తి-ఉయ్యూరు: ఉయ్యూరు ఆర్టీసీ డిపో పరిధిలో ప్రయాణికుల సలహాలు, సూచనల నిమిత్తం గురువారం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ కెఎస్ఆర్‌కె ప్రసాద్ తెలిపారు. ప్రయాణికులు 9959224796 నెంబర్‌కు ఫోన్ చేసి సలహాలు, సూచనలు తెలపాలని కోరారు.

ఎఎన్ఆర్ శత జయంతి వేడుకలు

ప్రజాశక్తి-ఘంటసాల: నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి వేడుకలను ఘంటసాలలోని వర్ల బిటిసి కళాశాలలో జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ తెలుగు సాహిత్య రంగానికి అక్కినేని లేని లోటు తీర్చలేనిదన్నారు. సినీరంగంలో అడుగు పెట్టకముందే రంగ స్థల నటులుగా ఎంతో ఖ్యాతి కలిగిన అక్కినేని నాగేశ్వరరావు చిత్రపరిశ్రమలో అద్భుతంగా రాణించేందుకు అనునిత్యం సాధన చేసేవారన్నారు. తెలుగుభాషా పరిరక్షణకు అక్కినేని నాగేశ్వరరావు ఎంతో పాటు పడేవారని తెలిపారు. ఈ సందర్భంగా అక్కినేని మిత్రుడు, ఆంధ్రప్రతిక సహ సంపాదకులు వి.వి.నరసింహారావు కుమారుడు వేమూరి విశ్వేశ్వరరావును ఘనంగా సత్కరించి మెమెంటో బహూకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి.వెంకటేశ్వరమ్మ, టీడీపీ నేతలు తుమ్మల చౌదరిబాబు, పరుచూరి సుభాష్ చంద్రబోస్, బండి పరాత్పరరావు, విశ్రాంత హెచ్ఎం పోతన వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కొత్త చెరువును రిజర్వాయర్‌గా అభివృద్ధి చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - మైలవరం : కొత్తచెరువును రిజర్వాయర్‌గా అభివృద్ధి చేసి బుడమేరు వరదనీటిని మళ్లించాలని, అర్హులందరికీ ఇళ్లు, మరుగుదొడ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ సిపిఎం మైలవరం మండలం చంద్రగూడెం గ్రామ మహాసభ తీర్మానించింది. హిందూ శ్మశాన వాటిక కేటాయించాలని, డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలని కోరింది. గ్రామ నాలుగో మహాసభ బుధవారం జరిగింది. ఈ మహాసభలో గ్రామ శాఖా కార్యదర్శిగా రావుల సుబ్బారావును ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈ కార్యక్రమంలో సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పీవీ.ఆంజేయులు, మండల కార్యదర్శి ఆర్.రమేష్‌బాబు, నాయకులు సిహెచ్.సుధాకర్ పాల్గొన్నారు.

మైలవరం ఎసిపిగా ప్రసాదరావు

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం ఎసిపిగా వై.ప్రసాద్‌రావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులకు ప్రజలకు మధ్య సంబంధాలు స్నేహపూర్వకంగా ఉండాలని, సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు ఎవరైనా పాల్పడుతుంటే పోలీసులకు సమాచారం అందజేయాలని చెప్పారు.

విద్య ద్వారానే ఏదైనా సాధించొచ్చు

ప్రజాశక్తి - మైలవరం : మనిషికి విద్య మూడో నేత్రమని విద్య ద్వారానే ఏదైనా సాధించవచ్చని రాష్ట్ర ఓపెన్ స్కూల్ సమన్వయకర్త పి.రవీంద్రనాథ్ అన్నారు. ఓపెన్ టెన్త్, ఇంటర్ ఇంటర్ ప్రవేశాల ప్రచారం నిమిత్తం బుధవారం స్థానిక లీలావతి గిరిజన పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు మధ్యలో ఆపేసి మరల చదువుకోవాలనుకునే వారికి ఈ ఓపెన్ పాఠశాల దిక్సూచి లాంటిదన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, కార్యదర్శి రాధాకుమారి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

22, 23 తేదీల్లో స్కూల్ గేమ్స్

ప్రజాశక్తి - వత్సవాయి : మండల స్థాయిలో స్కూల్ గేమ్స్ మండల లెవల్లో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఈ నెల 22, 23 తేదీల్లో జరుగుతాయని మండల విద్యాశాఖ అధికారి లాహోరి నాగరాజు నాయక్, వత్సవాయి జిల్లా పరిషత్తు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ కుమార్, ఎస్‌జిఎస్‌జిఎఫ్ సెక్రెటరీ మార్కపుడి బాబూరావు, వై.లక్ష్మీ కుమారి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వత్సవాయి జిల్లా పరిషత్ పాఠశాలలో అండర్ 14 ఇయర్, అండర్ 17 ఇయర్స్, బాల బాలికలకు కబడ్డీ, కోకో, వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్, యోగా, శేషు, అథ్లెటిక్స్ మొదలవు గేములు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్కూల్, గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలో, విద్యార్థులు పాల్గొనాలని తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో సెమీ కప్సకు పంపించనున్నట్లు తెలిపారు. పాల్గొనదలచిన వారు ఆధార్ కార్డు జిరాక్స్ మిడ్ డే మీల్స్ ప్రొఫార్మా తీసుకొని రావాలని తెలిపారు.

ప్రజాశక్తి - గంపలగూడెం : ఈ నెల 23, 24 తేదీల్లో విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఇఒ టివిడిఎల్ నరసింహారావు తెలిపారు. ఈ మేరకు బుధవారం తమ కార్యాలయంలో కెజిబివి, మోడల్‌స్కూల్, జిల్లా పరిషత్ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశమై నట్లు తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరగనున్న ఈ కార్యక్రమంలో కోకో, బాల్ బ్యాడ్మింటన్, కబడ్డీ, వాలీబాల్ తదితర క్రీడలు జరుగుతాయన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిపి శ్రీలక్ష్మి

రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - గంపలగూడెం : ఇటీవల పడిన అధిక వర్షాలతో మండలంలో రైతాంగం తీవ్రంగా దెబ్బ తిందని గంపల గూడెం ఎంపిపి గోగులమూడి శ్రీలక్ష్మి తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిషత్‌లో ఎంపిడిఒ ఎం. చెన్నయ్య అధ్యక్షతన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఎంపిపి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టం వేసే దశలో పారదర్శకతను పాటించారని విశ్వసిస్తు న్నట్లు చెప్పారు. చెన్నయ్య అధ్యక్షత వహించి మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య పనులు ప్రత్యేకంగా నిర్వహించాల్సి ఉంటుందని, పడిన అధిక వర్షాలతో విష జ్వరాలు ప్రబలి ప్రజలు నష్ట పోకూ డదని వివరించారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు ఏకగ్రీవం చేశారు. వ్యవసాయ శాఖ అధికారి బి.సాయి శ్రీ మాట్లాడుతూ ఈనెల 23 వరకు ఈ కాపు ఇకైవైసిల గడువు ప్రభుత్వం పెంచినట్లు చెప్పారు. తహశీల్దార్ వడ్డేశ్వరపు రాజకుమారి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కాకతీయ విద్యా సంస్థల విరాళం

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ కాకతీయ అపోలో విద్యా సంస్థల విద్యార్థులు, ఉపాధ్యాయులు, మేనేజ్మెంట్ కలిసి వరద బాధితుల సహాయం నిమిత్తం బుధవారం ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్ 3 లక్ష రూపాయల ఆర్ టి జి ఎస్ చేశారు. యాజమాన్యం పత్రికా ప్రకటన ద్వారా తెలుపుతూ ఈ చెక్కును ప్రైవేట్ విద్యా సంస్థల అధినేతలతో కలిసి ముఖ్యమంత్రికి అందించడం జరుగుతుందని తెలిపారు. వరదల సమయంలో ఈ విద్యా సంస్థల వారందరం కలిసి విజయవాడ సింగ్ నగర్ లో ఇంటింటికి వెళ్లి సుమారు 1,50,000 రూపాయల నిత్యావసర వస్తువులను బాధితులకు అందజేశారు.

పారిశుధ్యంతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి - గంపలగూడెం : గ్రామంలో పారిశుధ్య పనుల నిర్వహణతోనే ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని గంపలగూడెం ఎంపిడిఒ ఎం.చెన్నయ్య పేర్కొన్నారు. స్వచ్ఛతాహి కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయం నుండి పలు వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ప్రజలు పారిశుధ్య కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. ప్రతి ఉద్యోగి గ్రామం పరిశుభ్రతపై దష్టి పెట్టాలని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగులతో పాటు టిడిపి నాయకులు కోట వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - గంపలగూడెం ప్రతి విద్యార్థి తన జీవితంలో సమయాన్ని క్రమశిక్షణతో వినియోగించుకోవాలని ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. మోటివేటర్ ఎం.వాణి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి చదువుకునే దశలోని భవిష్యత్తుకు కలలు కనాలని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సమయపాలన భవిష్యత్తుకు బాటలపై ప్రతిజ్ఞ చేయించారు. హెచ్ఎం.కోటేశ్వరరావు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సైకిల్ మారథాన్

ప్రజాశక్తి - విస్సన్నపేట : స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా ఎంపిడిఒ వెంకటరమణ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులతో కలిసి సైకిల్ మారథాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ సుధాకర్ హెచ్ఎం ప్రసాద్ ఇఒ హరికృష్ణ కుమార్ పాఠశాల సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పెట్టుబడి సాయం త్వరగా ఇవ్వాలి

ప్రజాశక్తి - వీరులపాడు : కౌలు రైతులు ఖరీఫ్ వ్యవసాయం ప్రారంభమై మూడు నెలలవుతున్నా పెట్టుబడి సాయం అందలేదని రైతులు వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం, రైతులు కౌలు రైతుల కోసం పెట్టుబడి సాయం అందించేందుకు అన్నదాత సుఖీభవ పథకాన్ని ఏర్పాటు చేశారు. గత వైసిపి ప్రభుత్వం ప్రతి రైతు కుటుంబం రైతు భరోసా కింద ఏడాదికి 12,500 ఆర్థిక సాయం ఇస్తానని ప్రకటించిందని అధికారంలో వచ్చాక రూ.5వేలు కోత విధించిందని కౌలు రైతుల సంఘం మండల కార్యదర్శి చాట్ల రవి అన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే రైతులకు పెట్టుబడి సాయం కింద అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.20 వేలు ఇస్తామని ప్రకటించారని దాన్ని త్వరగా అమలు చేయాలని కోరారు.

కట్టలేరు రహదారికి మరమ్మతులు

ప్రజాశక్తి - గంపలగూడెం : ఇటీవల పడిన అధిక వర్షాలతో పూర్తిగా ధ్వంసమైన కట్టలేరు రహదారిపై ప్రయాణం ప్రళయంగా మారింది. దీనితో ప్రయాణికులు, విద్యార్థులు తీవ్ర కష్టాలను ఎదురుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ విషయమై స్పందించిన ఎంఎల్ఎ కె.శ్రీనివాస్ ఆదేశాను సారం మంగళవారం యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు పూర్తి చేశారు. దీనితో ప్రయాణానికి ఆటంకం తొలగింది.

వరద బాధితులకు వితరణ

ప్రజాశక్తి - గంపలగూడెం : స్థానిక గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నుండి విద్యార్థుల వద్ద సేకరించిన లక్ష రూపాయలను విజయవాడ వరద బాధితుల సహాయార్థం అందజేసినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ యరమల వెంకటరెడ్డి తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా పాఠశాలల యాజమాన్య చైర్మన్ ఎం.మోహన్ రావు ఈ చెక్కును అందుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కె సురేష్ ఉన్నారు.

కెబిఎన్ కాలేజీ పూర్వ విద్యార్థుల సాయం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : వర్షాలు వరదల బీభత్సంతో సకలం కోల్పోయి తల్లడిల్లుతున్న మూలపాడులోని వీరాంజనేయ కాలనీ బాధితులకు విజయవాడ కెబిఎన్ కాలేజీ పూర్వ విద్యార్థులు నిత్యావసర సరుకులు వంటసామాగ్రి దుప్పట్లు టవల్స్ పంపిణీ చేశారు. తమ సన్నిహితుల ద్వారా ఈ కాలనీలో వరద ప్రభావం ఎక్కువగా ఉందన్న విషయాన్ని తెలుసుకొని ఈ ప్రాంతాన్ని ఎంచుకున్న కెబిఎన్ కాలేజ్ పూర్వ విద్యార్థులు బుధవారం మధ్యాహ్నం 116 బాధిత కుటుంబాలకు 116 కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రెసిడెంట్ తాడిపర్తి మధు సెక్రటరీ కరంశెట్టి రాధా వి.సుబ్బారావు, ఫ్లడ్ రిలీఫ్ కమిటీ మెంబర్స్ లీలామోహన్ గౌరీ శంకర్ బోస్ రామకృష్ణ, ఎ.వెంకటరత్నం ఓం ప్రకాష్ రామానుజ రావు మహేంద్ర శ్రీనివాస్ గోపి స్థానిక సేవా కార్యకర్త మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పక్షోత్సవాల్లో పాల్గొన్న విద్యార్థులు

ముగిసిన నేత్రదాన పక్షోత్సవాలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నేత్రదానం మహోన్నతమైనదని, ఒక వ్యక్తి మరణించగా అతని నేత్రాలను దానం చేయంతో ఇద్దరి అంధుల జీవితాలలో వెలుగు వస్తుందని, నేత్రదానం గురించి అపోహలు విడనాడాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ సమరం అన్నారు. స్వేఛ్చా గోరా ఐ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన నేత్రదాన ప్రచార పక్షోత్సవాల ముగింపు సభ బుధవారం సాయంత్రం జరిగింది. ఈకార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ సమరం మాట్లాడుతూ నేత్రాలను మట్టిపాలు, బుగ్గిపాలు చేయకుండా నేత్రదానానికి ముందుకు రావాలన్నారు. నేత్రదానం గురించి విస్తృత ప్రచారం జరగాలన్నారు. ఈసభకు అధ్యక్షత వహించిన వాసవ్య మహళా మండలి కార్యదర్శి రశ్మి మాట్లాడుతూ నేత్రదాన ఉద్యమంలో భాగస్వాములు అయితే నల్లగుడ్డు అంధత్వం అతి త్వరితంగా తొలగింపబడుతుందన్నారు. ఈ పక్షోత్సవాల ముగింపు సభలో స్వేఛ్చా గోరా ఐ బ్యాంక్ నిర్వహించిన వివిధ పోటీల న్యాయ నిర్ణేతగా వ్యవహరించిన కళాసాగర్2ను సత్కరించారు. స్వేఛ్చా గోరా ఐ బ్యాంక్ మేనేజర్ డి.రవికుమార్, డాక్టర్ దీక్ష, డాక్టర్ మారు, మోహబూబ్ అజామ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి - వత్సవాయి : పుట్టిన ప్రతి వ్యక్తి పేదలకు ఎంతో కొంత సహాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా ఆర్యవైశ్య సంఘం తొలి అధ్యక్షులు బొగ్గవరపు వెంకట రాజారావు అన్నారు. ఇటీవల వచ్చిన వరదలకు దెబ్బతిన్న ఇబ్రహీంపట్నం మండలం ఫెర్రీ గ్రామానికి చెందిన వికలాంగులు ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన వ్యక్తికి రూ.30వేలు చెక్కును నందిగామ ఆర్యవైశ్య సభ్యుల సహకారంతో, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొగ్గవరపు వెంకట రాజారావు ఆర్థిక సహకారంతో కలిపి చెక్కును అందజేశారు. కుటుంబ ఆర్థిక అభివృద్ధి కోసం ఈ చెక్కును ఉపయోగించుకోవాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామసత్య నారాయణ, జిల్లా అధ్యక్షుడు బొగ్గవరపు వెంకట రాజారావు, కార్యదర్శి నాళ్ల చిన సత్యంబాబు, ఎచూరి రాము, నందిగామ వాసవి మార్కెట్ విఘ్నేశ్వర నవరాత్రుల ముగింపు వేడుకలలో స్టేజీమీద చెక్కును అందచేశారు.

బాధితులకు సాయం

ప్రజాశక్తి - తిరువూరు : జయవాడలోబుడమేరు వరదల్లో చిక్కుకున్న వారికి నాలుగు రోజుల పాటు ఆహార పదార్థాలు, వాటర్ బాటి ల్స్ ఏపీ ప్రైవేట్ అర్చక పురోహిత సంఘం ఆధ్వర్యంలో పంపిణీ చేసిన ట్లు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈశ్వర ప్రగడ విజయకుమార్ రాజా తెలిపారు. ఆప దలో ఉన్న అర్చ కులతో పాటు ప్రజలకు కష్టం వచ్చినా ముందుంటామని మా సంఘం నిరూపించిందన్నారు.

మానసిక ఆరోగ్యంపై అవగాహన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : వాసవ్య మహిళా మండలి విజయవాడ వారు గత కొన్ని నెలలుగా ఇబ్రహీంపట్నం మండలంలో ది లైవ్ లవ్ లాఫ్ ఫౌండేషన్ మరియు సికె బిర్లా గ్రూప్ వారి సామాజిక బాధ్యత కార్యక్రమాలలో భాగంగా సాంత్వన - కమ్యూనిటీ మానసిక ఆరోగ్య ప్రోగ్రాంను నిర్వహిస్తున్నారు. అంగన్వాడీ వర్కర్లు తమ పరిధిలోని ప్రజలకు మానసిక ఆరోగ్యం గురించి, ఎక్కడ సహాయం తీసుకోవాలి అనే దాని గురించి కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమం నిర్వహించారు. అనారోగ్య కారకాలు, మానసిక అనారోగ్య లక్షణాలను గుర్తించి సైకియాట్రిస్ట్ దగ్గరకు, దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించేందుకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ రామారావు మాట్లాడుతూ నేషనల్ మెంటల్ హెల్త్ సర్వే (ఎన్ఎంహెచ్ఎస్) 2015–16 ప్రకారం, భారతదేశంలో 10.6శాతం మంది పెద్దలు మానసిక రుగ్మతలతో బాధపడుతున్నారని, మానసిక రుగ్మతలకు చికిత్స వ్యత్యాసం వివిధ రుగ్మతలకు 70శాతం నుండి 92శాతం మధ్య ఉందని ఆర్థిక సర్వే పేర్కొందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈలప్రోలు సూపర్వైజర్ రమాదేవి, ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ రామారావు, అంగన్వాడి కార్యకర్తలు వాసవ్య మహిళా మండలి సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లలకు విజ్ఞాన్ని పంచుతున్న

జెవివి సంచార ప్రదర్శన

ప్రజాశక్తి-మోపిదేవి: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంచార విజ్ఞాన ప్రదర్శన పిల్లలకు విజ్ఞానాన్ని పంచుతుంది. వారిలో ఆసక్తిని రేకెత్తిస్తుంది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు ఈ సంచార విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించి కొత్త విషయాలు తెలుసుకున్నారు. బుధవారం మోపిదేవి జెడ్పీ హైస్కూలు విద్యార్థులు ప్రదర్శనను తిలకించారు. జెవివి ప్రతినిధులు నరేంద్ర, రాజ, విష్ణు తల్లిదండ్రుల నుంచి వచ్చే లక్షణాలు డిఎన్ఎ నమూనా తయారు చేసి చూపించారు. వంశ పారంపర్యంగా వచ్చే రోగాల పట్ల అవగాహన కల్పించారు. మేనరికం పెళ్లిళు చేసుకుంటే కలిగే అనర్థాలను వివరించారు. శరీరంలో రక్త కణాలు ఉత్పత్తి తగ్గితే తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు జెనెటిక్ వ్యాధులను ఎలా నివారించుకోవచ్చో విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు.

కుళ్లిన పంటలు... కుమిలిపోతున్న రైతులు

ప్రజాశక్తి-ఉంగుటూరు: ఇటీవల కురిసిన వర్షాలకు పంటలు కుళ్లిపోవడంతో రైతులు కుమిలిపోతున్నారు. మండలంలో 25,600 ఎకరాల్లో వరి పైరు సాగులో ఉంది. మరో 60 ఎకరాలు వివిధ వాణిజ్య పంటలు ఉత్పత్తి అవుతున్నాయి. తుఫాను కారణంగా వచ్చిన వరదల్లో 7వేల 500 ఎకరాల వరి పైరు నీట మునిగి 15 రోజులు నాని కుళ్ళిపోయి పూర్తిగా ధ్వంసం అయ్యింది అని వ్యవసాయ శాఖ అధికారులు నిర్ధారణ చేశారు. అధికారులు నిర్ధారించిన నష్టం జరిగిన పంటకు ప్రభుత్వం ఎకరాకు 10 వేల రూపాయలు పరిహారం చెల్లిస్తామని ప్రకటించింది. ప్రభుత్వ ప్రకటన పై ముంపుకు గురైె పంట పూర్తిగా నష్టపోయిన రైతులు మండిపడుతున్నారు. వరదల్లో చిక్కుకుని ఇబ్బందులు పడిన విజయవాడ నగర ప్రజలను కాపాడేందుకు 10 రోజులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అక్కడే నివాసం ఉండి వారిని ఆదుకునేందుకు కష్టపడ్డారు. అదేవిధంగా దేశానికి అన్నం పెట్టే రైతులను ప్రధానంగా ఉంగుటూరు మండలం బుడమేరు ముంపు ప్రాంతాలను ఎందుకు సందర్శించరు... కనీసం మా నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు తో సహా వరద వచ్చి 15 రోజులు గడుస్తున్నా నేటికీ పలకరించిన పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలకరించి మా అభిప్రాయాలు తీసుకున్న, పాడైపోయిన పంటను పరిశీలన చేసి చూసిన పరిహారం మరోలా ఉండేదేమో అని అభిప్రాయ పడుతున్న రైతులు. పంట నీట మునిగి కుళ్ళి వాసన వస్తున్న పరిస్థితి లో అంటు రోగాలు ప్రబలుతాయేమో అనే విధంగా రైతులు మాట్లాడుతున్న పరిస్థితి. మీ అభిప్రాయం మేరకు మీరు ఎంత పరిహారం చెల్లించాలని కోరుతున్నారు అని ప్రజాశక్తి అడుగగా ప్రభుత్వం ప్రకటించిన పదివేల రూపాయలు ప్రాథమిక ఖర్చులకు కూడా సరితూగవని కనీసంగా 25 వేల రూపాయలు పరిహారం ఇస్తే కొంతమేర బయటపడటానికి అవకాశం ఉంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే నేపథ్యంలో రైతు, కౌలు రైతు సంఘాల నాయకులు మండలంలోని ముంపు ప్రాంతాలను పరిశీలించిన తర్వాత రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలను కోరగా ప్రజాశక్తి కి చెప్పిన విధంగానే ఆయా సంఘాల నాయకులకు వివరించారు.

వంశీకృష్ణకు అంబేద్కర్ జాతీయ పురస్కారం

ప్రజాశక్తి-గుడివాడ: బెంగళూరులోని డా.బి.ఆర్ అంబేద్కర్ భవనంలో ఈ నెల 14వ తేదీన సమాజానికి అహించిన విశేష సేవలకు గుర్తింపుగా గుడివాడకు చెందిన పెనుమోతు వంశీకృష్ణకు డా.బి.ఆర్.అంబేద్కర్ జాతీయ పురస్కారం అందించారు. ఈ సందర్భముగా పెనుమోతు వంశీ కష్ణని బిజెపి జిల్లా అధ్యక్షులు గుత్తికొండ శ్రీరాజబాబు, రాష్ట్ర నాయకులు రామినేని వెంకట కష్ణ, పట్టణ అధ్యక్షులు యర్రపోతు అర్జున్, నాయకులు చందు ఆంజనేయులు, కె.కె.డి ప్రసాద్, మేక శ్రీనివాసరావు, శలంకాయల లీలాకుమారి, లక్ష్మీనారాయణ, కొత్త కిరణ్, పల్లపోతు మురళి, పరుచూరి మురళి తధితరులు అభినందించారు.

ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి-బంటుమిల్లి: భారీ వర్షాలకు నష్టపోయిన రైతులుకు నష్టపరిహారం, భీమా, ఇన్‌పుట్ సబ్సిడీలు ఇప్పించాలని స్థానిక తహశీల్దార్ రైతు సంఘం నాయకులు బుధవారం వినతిపత్రం అందజేశారు. పూర్తిగా ముంపునకు గురైన వరి పొలాలకు ఎకరానికి రూ.25 వేలు, పాక్షికంగా దెబ్బతిన్న పొలాలకు రూ.10 వేలు చొప్పున ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, బంటుమిల్లి మండల కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్, కంఠమనేని మురళీమోహన్, పట్టపు నాగబాబు, గౌరిశెట్టి బాబురావు, సుంకర నవీన్, వడ్డే రమేష్, గొట్టిపాటి గంగాధర్ పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్ పోటీల్లో జాన్‌బాబుకు బంగారు పతకం

ప్రజాశక్తి-గుడివాడ: ఇటీవల జరిగిన రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ పోటీల్లో స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థి పెద్ది జాన్‌బాబు బంగారు పతకం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ చిట్టూరి రవీంద్రబాబు తెలిపారు. బుధవారం స్థానిక కళాశాల ప్రాంగణంలో విద్యార్థి జాన్‌బాబును సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆలియా బేగం, ఏ.వో బాలాజీ, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

పూడికతీత పనులకు 'వికుర్తి' సాయం

ప్రజాశక్తి-కోడూరు: సాలెంపాలెం, బడేవారిపాలెం, బావిశెట్టివారిపాలెం, నారేపాలెం గ్రామాల్లో సాగయ్యే పొలాలు కొద్దిపాటి వర్షానికే ముంపు బారిన పడుతూ ఉండటంతో రైతులు నష్టపోతున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముందు ఆ ప్రాంత రైతులు తాము ఎదుర్కొంటున్న సమస్యను పారిశ్రామికవేత్త వికుర్తి శ్రీనివాస్ దృష్టికి తీసుకువచ్చి ప్రొక్లెయినర్ సమకుర్చాలని రైతులంతా కలిసికట్టుగా డ్రెయిన్ పూడిక తీసుకుంటామని కోరారు. వెంటనే స్పందించిన శ్రీనివాస్ శింకు పూడికతీతకు ప్రొక్లెయినర్ సామకూర్చగా వరదలకు ముందు దాదాపు 20 గంటలు పని చేయగా అప్పటి వరకు ఉగ్గబట్టిన డ్రైన్ పారుదల వేగం పెరిగింది. అయితే వరదల కారణంగా పనులు నిలచిపోగా గడచిన రెండు రోజులుగా పనులు తిరిగి ప్రారంభమయ్యాయి. బుధవారం పనులను శ్రీనివాస్ సోదరుడు వికుర్తి రాంబాబు పరిశీలించగా రైతులు శ్రీనివాస్, రాంబాబులకు కృతజ్ఞతలు తెలిపారు.

'సూర్యఘర్' ఎంతో ప్రయోజనకరం : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

పిఎం సూర్యఘర్ పథకం వినియోగదారులకు ఎంతో ప్రయోజనకరమని అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో రాష్ట్ర సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో పీఎం సూర్య ఘర్ సౌర విద్యుత్ పథకం పై కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పీఎం సూర్యఘర్- ముఫ్త్ బిజిలి యోజన పేరుతో సౌర విద్యుత్ పథకాన్ని దిగువ, మధ్యతరగతి నివాస వినియోగదారుల ప్రయోజనం కోసం అమలు చేస్తుందన్నారు. ఈ పథకం చాలా మంచి పథకమని, దీని వలన వినియోగదారులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు.ప్రతి ఇంటిలో విద్యుత్ ఛార్జీల బిల్లు ఖర్చు ఎక్కువగా ఉంటుందన్నారు. గతంలో పరిస్థితులు గమనిస్తే మొదట్లో 60 వ్యాట్ బల్బులు వాడే వారమని, దాని వలన ఎక్కువ విద్యుత్తు ఖర్చు అవ్వడంతో ట్యూబ్లైట్‌ల వాడకానికి మారామని, తదుపరి ఎల్ఈడీ దీపాలు వినియోగించి విద్యుత్ ఆదా చేస్తున్నామన్నారు. తాజాగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సౌర విద్యుత్ పథకాన్ని వినియోగదారుల శ్రేయస్సు కోసం ప్రవేశపెట్టాయన్నారు. ఒక్కసారి పెట్టుబడి పెడితే తదుపరి విద్యుత్ చార్జీలు తగ్గిపోతాయన్నారు. ఇంటి పైకప్పు పై సౌరఫలకాలను అమర్చుకుంటే తద్వారా విద్యుత్తు ఉత్పత్తి అవుతుందన్నారు. దీంతో విద్యుత్చార్జీల బిల్లు మనకు ఆదా అవుతుందన్నారు ఈ పథకం కింద సౌరఫలకాలు అమర్చుకునే వినియోగదారులకు బ్యాంకర్లు కూడా రుణ సహాయం అందిస్తారని నెలవారి కంతులలో దానిని తీర్చుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చింత రవి బాలకష్ణ నాట్య బందం వారిచే ఏర్పాటుచేసిన కూచిపూడి నత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యాశాలలో విద్యుత్ శాఖ ఈఈ భాస్కరరావు మచిలీపట్నం గుడివాడ మున్సిపల్ కమిషనర్లు జి బాలసుబ్రమణ్యం ఎల్డీఎం జయవర్ధన్, జడ్పిసిఈఓ ఆనంద్ కుమార్ పౌరసరఫరాల సంస్థ డిఎం సతీష్, జిల్లా పశుసంవర్ధక అధికారి శ్రీనివాసరావు, బీసీ సంక్షేమ అధికారి రమేష్, గిరిజన సంక్షేమ అధికారి ప్రకాష్ రావు,పర్యాటక అధికారి రామ్ లక్ష్మణ్ తదితర జిల్లా అధికారులు విద్యుత్ శాఖ డీఈలు రామకష్ణ, మాణిక్యాలరావు, శ్రీనివాసులు, సుందర్రావు సచివాలయ కార్యదర్శులు, వివిధ బ్యాంకుల మేనేజర్లు పలువురు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, రైస్ మిల్లర్ సంగం సభ్యులు, వినియోగదారులు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణ పనులు వేగవంతం

బుధవారం మధ్యాహ్నం నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ గృహ నిర్మాణంపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో టెలికాన్ఫెరెన్స్ నిర్వహించి మండలాల వారీగా పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గహ నిర్మాణం పురోగతి నిదానంగా ఉందన్నారు. ముఖ్యంగా అవనిగడ్డ, గుడివాడ, పెడన నియోజకవర్గాలలో గహ నిర్మాణం వెనుకబడి ఉందన్నారు. ఈ నెలాఖరు నాటికి 729 ఇల్లు పూర్తి కావాల్సి ఉందని, వచ్చే అక్టోబర్ మాసానికి 2,168 ఇల్లు పైకప్పు స్థాయి వరకు పూర్తి చేయాల్సి ఉందన్నారు. వచ్చే సంవత్సరం మార్చి మాసాంతానికి 12,613 ఇల్లు పూర్తి చేయాల్సి ఉందన్నారు. ముఖ్యంగా అవనిగడ్డ, నాగాయలంక, మోపిదేవి, గుడివాడ, నందివాడ, పెడన బంటుమిల్లి మండలాల్లోని గ్రామ సచివాలయాల పరిధిలో ఇంజనీరింగ్ సహాయకులు గహ నిర్మాణం పై సరైన దష్టి పెట్టడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం గహ నిర్మాణం కోసం ఇచ్చే నిధులు వచ్చే సంవత్సరం మార్చి తో ముగుస్తుందని ఆలోగానే లబ్ధిదారులు తమ ఇల్లు పూర్తి చేసుకుంటే సంబంధిత ఇంటి నిర్మాణం బిల్లులను చెల్లించే అవకాశం ఉంటుందన్నారు. సమయం దాటితే నిధులు రావని, బిల్లులు చెల్లింపుకావని, సమస్యలు తలెత్తుతాయని స్పష్టంగా లబ్ధిదారులకు తెలియజేయాల్సి ఉంటుందన్నారు. గహ నిర్మాణ యూనిట్ విలువ పెరుగుతుందని ఆలోచనలో కొందరు ఇల్లు నిర్మించుకొనుటకు ముందుకు రావడంలేదని తన దష్టికి వచ్చిందని, పాత ఇల్లు మంజూరైన వారికి ముందు నిర్ణయించిన యూనిట్ విలువలోనే ఇల్లు పూర్తి చేసుకోవాలని వివరించాలన్నారు. ఈ విషయమై నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని ఇళ్ల నిర్మాణం పురోగతి వేగవంతం చేయాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్లో జిల్లా గహ నిర్మాణ అధికారి జివి సూర్యనారాయణ, డిపిఓ నాగేశ్వర్ నాయక్ పాల్గొన్నారు.

అదనపు వసూళ్లపై విచారించాలి

ప్రజాశక్తి-కోడూరు: కోడూరు గ్రామంలోని గల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో సెక్రటరీగా పనిచేసే అరజా నగరాయులు ఎల్‌టి లోన్ పేరుతో ఒక్కొక్క రైతు దగ్గర 50 వేల నుంచి 60 వేల వరకు రసీదులు లేకుండా, రైతు నేత్ర కక్షక మిత్ర లోన్లు ఇచ్చి లక్షకి ఖర్చుల నిమిత్తం 1500 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని క్రాప్ లోన్లు ఇచ్చిన వారికి లక్షకి వెయ్యి రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని కెడిసిసి బ్యాంక్ మాజీ ప్రెసిడెంట్ ముద్దినేని చంద్రరావు ఆరోపించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నగరాయులు తనకు జీతం నిమిత్తం నెలకు 65 వేల రూపాయలు, క్యాష్ బుక్‌లో ఖర్చుల నిమిత్తం 35 వేల రూపాయలు రాసుకుంటున్నారని లక్ష రూపాయలతో తనకు ప్రత్యేకంగా సొసైటీ డబ్బులతో క్యాబిన్ ఏర్పాటు చేసుకుని దానిలో ఏసి కూడా ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. ఆరు నెలల కింద మహాజన సమావేశంలో రైతులు రాకపోతే ఫోర్జరీ సంతకాలు పెట్టి కోర్టుకు వెళ్లి స్టే ఆర్డర్ తీసుకొచ్చాడని ఈ సంతకాలు అసలైనవో కాదో విచారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంకొల్లు సత్యనారాయణ, మురళి, పూర్ణచంద్రరావు, గంగాప్రసాద్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

జీవో 115 రద్దు కోరుతూ నిరసన

ప్రజాశక్తి-గుడివాడ : జీవో నెంబర్ 115 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం స్థానిక ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ గేటు వద్ద ఔట్సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ నర్సులు నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్జీవోస్ అసోసియేషన్ గుడివాడ యూనిట్ ఉపాధ్యక్షురాలు నిర్మల లారెన్స్ మాట్లాడుతూ ఇంటెన్సిఫైడ్ శిక్షణ తీసుకున్న వారికి స్టాఫ్ నర్సులుగా ఉద్యోగాలు ఇచ్చేలా ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీ.వో నెంబర్ 115 ను వెంటనే రద్దు చేయాలని ఉద్యోగులు చేస్తూ నిరసన చేపట్టిన నర్సులకు ఎన్జీవోస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మద్దతు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ సిబ్బంది లక్ష్మి, ప్రసన్న, బ్లాండిన తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - వత్సవాయి : ప్రతి విద్యార్థి ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం తొలి అధ్యక్షులు బొగ్గవరపు వెంకట రాజారావు అన్నారు. నందిగామ మండలంలోని అంబారుపేట గ్రామానికి చెందిన 10వ తరగతిలో 95శాతం మార్కులు సాధించిన పేద విద్యార్థిని చందనకు కళాశాల ఫీజు నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు కాదని ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి ఇఒ హిమాం సాహెబ్ పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న దృశ్యం

అన్నదానం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లిలో ని శ్రీ సిద్ధి వినాయకుని గుడిలో గణపతి నవరాత్రుల సందర్భంగా బుధవారం అన్నదానుం నిర్వహించారు. అందులో భాగంగా సుమారు 6 వేల మందికి కుల మతాలకు అతీతంగా అన్నసమారాధనలో పాల్గొన్నారు. పలు కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ గుడిపూడి హరికృష్ణ తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నేతి సంధ్యారాణి ఆలయ కమిటీ చైర్మన్ గుడిపూడి హరికృష్ణ గుడిలో కార్యక్రమాలు నిర్వహించారు. విచ్చేసిన పలువురు ప్రముఖులను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వినాయక చవితి పండుగను ఘనంగా నిర్వహించి, నవరాత్రులు పూర్తయిన తర్వాత అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. నిత్యం అన్నదానం చేస్తున్న అల్తాఫ్ బాబా, జనసేన అధికార ప్రతినిధి అక్కల గాంధీ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పచ్చి పులుసు రాము, మానస రమణ, సుబ్రహ్మణ్యం, గౌరా శీను, హైదర్, బాలాజీ, కోటేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

నూతన ఉత్పత్తుల ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : శ్రీరామ్ ఫార్మ్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో ఐదు కొత్త తరం పంట సంరక్షణ, ప్రత్యేక మొక్కల పోషకాహార ఉత్పత్తులను ఆవిష్కరించినట్లు సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజయ్ తెలిపారు. నగరంలోని హోటల్ మినర్వా గ్రాండ్‌లో బుధవారం ఉదయం ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. అనంతరం మాట్లాడుతూ నూతన పంట రక్షణ, స్పెషాలిటీ ప్లాంట్ న్యూట్రిషన్ ఉత్పత్తులను కూడా విడుదల చేసినట్లు తెలిపారు. ఈ కొత్త ఉత్పత్తులు పంట సంరక్షణతో పాటు పెంపకందారులను వారి అభివృద్ధి చెందుతున్న అవసరాలను పరిష్కరించే స్థిరమైన వ్యవసాయ పద్ధతులను కూడా నిర్వహిస్తుందన్నారు. పంట సంరక్షణకు సంబంధించి ఎప్పటికపుడు తమ సంస్థ నూతన ఉత్పత్తులను అందిస్తుందన్నారు. ఇందులో భాగంగా రైతులు, వివిధ కంపెనీ ప్రతినిధుల సమక్షంలో నూతన ఉత్పత్తులను ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

సైన్స్‌పై విద్యార్థుల్లో అవగాహన పెరగాలి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : బాల్యం దశ నుంచే విద్యార్థుల్లో సైన్స్ రంగం పట్ల అవగాహన, నూతన అంశాలు తెలుసుకోవాలనే ఆసక్తి పెరగాలని ఎనికెపాడు శ్రీ విజ్ఞాన విహార పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.శైలజ అన్నారు. భారత అంతరిక్షయాన పరిశోధన సంస్థ (ఇస్రో) దేశవ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో నిర్వహిస్తున్న 'స్పేస్ ఆన్ వీల్స్' వాహనం ఎనికేపాడులోని శ్రీ విజ్ఞాన విహార విద్యార్థులకు బుధవారం కనువిందు చేసింది. ఈ వాహనంలో ఇస్రో చేపట్టిన పరిశోధనలు వాటిలో వినియోగించిన సాంకేతిక పరిజ్ఞానం, భారతదేశం ప్రయోగించిన వివిధ ఉపగ్రహాల ఛాయాచిత్రాలు వంటి ఆశ్చర్యకరమైన అంశాలతో సమ్మిళితమైన ఈ వాహనం తమ పాఠశాలకు రావడం పట్ల తమ విద్యార్థులతో సహా ఎంతో గర్వపడుతున్నామన్నారు. అంతరిక్ష పరిశోధన, ఉపగ్రహ సాంకేతికత, ఇస్రో మైలురాళ్లపై ఇంటరాక్టివ్ ఎగ్జిబిషన్లు, ఇస్రో అంతరిక్ష నౌక, ప్రయోగ వాహనాలు, ఉపగ్రహాల స్కేల్ నమూనాలు స్పేస్ మిషన్ల వర్చువల్ రియాలిటీ అనుభవాలు ఇస్రో శాస్త్రవేత్తలు, ఇంజనీర్లచే నిపుణుల చర్చలు, వర్క్‌షాప్‌లు విద్యార్థుల కోసం హ్యాండ్-ఆన్ కార్యకలాపాలు, క్విజ్‌లు వంటి ఎన్నో అంశాలు ఈ వాహనాన్ని సందర్శించి తమ విద్యార్థులు సైన్స్ అంశాల్లో మరింత ముందుకు వెళ్లేందుకు దోహదపడుతుందని తెలిపారు. 'ఇస్రో 'స్పేస్ ఆన్ వీల్స్'ని మా క్యాంపస్‌లో నిర్వహించడం పట్ల తాము చాలా సంతోషంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో ఉప ప్రధానోపాధ్యాయులు జి.రామాంజనేయులు, ఎం.లక్ష్మీ కుమారి, షణ్ముఖ్, సిహెచ్.కిషోర్ తదితరులతో సహా ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ప్రాజెక్టు గురించి వివరిస్తున్న విద్యార్థి

యుటిఎఫ్ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుడమేరు వరదబాధితుల సహాయార్థం ఇచ్చిన పిలుపు మేరకు జిల్లాలో అనేకమంది సహకారంతో వచ్చిన విరాళాలతో దుప్పట్లు, చీర, లుంగి టవలు, వంటి దుస్తులు ప్రతి కుటుంబానికి బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణ గుంటూరు పట్టభద్రులు ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు బాధితులకు పంపిణీ చేశారు. యుటిఎఫ్ సంఘం అధ్యయనం అధ్యాపనం, సామాజిక స్పృహ నినాదాలతో పనిచేస్తూ గడిచిన 50 ఏళ్లలో అనేక సేవా కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బుడమేరు వరద బాధితుల సహాయార్థం సేవా కార్యక్రమాలు వంటివి చేస్తూ సామాజిక స్పృహ గల సంఘంగా నిలబడి, అగ్రగామి సంఘంగా నిలబడిందని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి ఎస్‌పి మనోహర్ కుమార్ యుటిఎఫ్ జిల్లా శాఖతో పాటు కోనసీమ, తూర్పుగోదావరి, ప్రకాశం తదితర జిల్లాల నుంచి కూడా యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిత్యావసరాలు తెచ్చి రాష్ట్ర నాయకత్వం సహకారంతో విజయవాడ నగరం, ఇబ్రహీంపట్నం ముంపు ప్రాంతాల్లో బియ్యం, నిత్యావసరాలు పంపిణీ వంటి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.సుందరయ్య మాట్లాడుతూ సింగ్ నగర్, పాయకాపురం, వాంబే కాలనీ వంటి ముంపు ప్రాంతాల్లో కొన్ని అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్‌తో బాధిత కుటుంబాలకు దుస్తులు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎ.గోపాలకృష్ణ, జిల్లా కార్యదర్శి బి.రెడ్‌స్టార్, డి.హరిప్రసాద్, జిల్లా ఆడిట్ సభ్యుడు రాష్ట్ర కౌన్సిలర్ ఎం.లింగా రెడ్డి,రత్నకమల్ బాబు, చలపతి రావు, సిటీ యుటిఎఫ్‌నాయకులు ఎం శ్రీనివాస రావు, సైదా సాహెబ్, సుప్రజ, గజ లక్ష్మి వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

దుస్తులు అందజేసిన ఎంఎల్‌సి లక్ష్మణరావు, తదితరులు

ఆదిత్య బిర్లా ఇన్సూరెన్స్ ఇండెక్స్ విడుదల

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : ఆదిత్య బిర్లా సన్‌లైఫ్ ఇన్సూరెన్స్ ఇండెక్స్‌ను విడుదల చేసినట్లు సంస్థ రీజనల్ ఇన్‌ఛార్జి కె.ఎస్.ఆర్.రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కాలంలో ఎక్కువ మంది తమ ఆర్థిక అవసరాల కోసం ఇన్సూరెన్స్ పట్ల ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. ముఖ్యంగా విజయవాడ నగరంలో వివిధ ప్రాంతాలలో తమ సంస్థ నిర్వహించిన సర్వేలో ఆర్థిక అనిశ్చిత స్థాయిని 90 శాతం మందిరిసొగా అంచనా వేస్తున్నారని దీనిని దృష్టిలో ఉంచుకుని ఇన్సూరెన్స్‌ను ఎలా చేయాలని ఆలోచిస్తున్నారని తెలిపారు. తక్కువగా 43 శాతం మంది వ్యాపారులు మాత్రమే వ్యాపార స్థిరత్వం, వృద్ధిపైన విశ్వాసం వ్యక్తం చేస్తున్నారన్నారు.

ఈ- క్రాప్ నమోదు గడువు పెంపు

ప్రజాశక్తి - తిరువూరు : ఖరీఫ్ 2024 ఈ-పంట బుకింగ్ సెప్టెంబరు 23వ వరకు పొడిగించినట్లు తిరువూరు మండల వ్యవసాయాధికారి పి.పద్మ తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో గ్రామ వ్యవసాయ సహాయకులు అందుబాటులో ఉన్నారని, రైతులందరూ ఖరీఫ్ -2024 పంట కాలంలో సాగు చేసిన పంటలను త్వరితగతిన ఈ- పంట నమోదు, ఈ- కేవైసీ (వేలిముద్రలు) చేయిం చుకోవాలని కోరారు. ఈ కేవైసీ చేయించుకున్న వారికి మాత్రమే రైతు లకు ప్రభుత్వ అందించే వివిధ పథకాలు అయిన పంట నష్టపరిహారం, పంటల భీమా పథకం, సున్నా వడ్డీ పంట రుణాలు, కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవడం మొదలైనవి వర్తిస్తాయని పద్మ పేర్కొన్నారు. వరి, పెసర, మినుము, చెరకు, ప్రత్తి, మొక్కజొన్న మొదలగు పంటలు ఏవైనా సరే విధిగా ఈ క్రాప్ బుకింగ్ నందు నమోదు చేయించు కోవాలి సూచించారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల సిబ్బంది తమ గ్రామాల్లో ఈ -పంట నమోదు వల్ల ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించాలని ఆమె విఎఎలను ఆదేశించారు.

వరద బాధితులకు ఎపిడబ్ల్యుజెఎఫ్ బియ్యం, కిట్లు పంపిణీ

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం సింగ్‌నగర్ ఫ్లైవోవర్ దిగువన వున్న పెట్రోల్ బంక్ ఆవరణలో విజయవాడ వరద బాధితులకు బియ్యం, బిస్కెట్ ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్ కిట్లు పంపిణీ చేశారు. సింగ్ నగర్, ఆంధ్రప్రభ కాలనీ, ఇతర ప్రాంతాలకు చెందిన జర్నలిస్టులు, ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లకు 500 కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.గోరంట్లప్ప, ప్రజాశక్తి బ్యూరో చీఫ్ వి.సురేష్, సీనియర్ జర్నలిస్ట్ ఎన్.పవన్‌కుమార్, ఫెడరేషన్ జిల్లా కమిటీ అధ్యక్షుడు కలిమిశ్రీ, సభ్యులు సురేష్బాబు కుర్రా, చొప్పా రాఘవేంద్రశేఖర్, విజయవాడ వెస్ట్ కమిటీ అధ్యక్షులు నరేంద్ర, కార్యదర్శి ఫణికుమార్, ఎమ్మిగనూరు కమిటీ అధ్యక్షులు ఎస్.కె.షబ్బీర్, గౌరవాధ్యక్షులు దేవేంద్రమూర్తి, చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు వై.వెంకటేష్, కార్యదర్శి దేవీశంకర్, కోశాధికారి ఖాదర్ బేగ్ పాల్గొన్నారు.

బియ్యం, ఇతర కిట్లు తరలిస్తున్న దృశ్యం

కడప జిల్లా విద్యుత్ ఉద్యోగుల సామాజిక సేవా సంఘం సాయం

దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష్ రావు ఆదేశాల మేరకు కడప జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్.రమణ ఆధ్వర్యంలో కడప విద్యుత్ ఉద్యోగుల సామాజిక సేవా సంఘం తరపున విజయవాడలోని వరద బాధితులకు రూ.7.50లక్షలతో సుమారు వెయ్యి మందికి నిత్యావసర వస్తువులు సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కన్స్ట్రక్షన్, సామాజిక సేవ సంఘ అధ్యక్షులు డి.నాగరాజు, సేవా సంఘం జనరల్ సెక్రెటరీ ఎం.వి.చలపతి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్.భరణి కృష్ణ, అధికారులు విద్యుత్ సిబ్బంది అన్ని యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

సాయం చేస్తున్న ఉద్యోగుల సంఘం నాయకులు

సంక్షేమ కార్యక్రమాలు కొనసాగింపు

కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ ఆంజనేయులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఆకస్మికంగా వచ్చిన విపత్తుల వల్ల పాడి రైతలకు ఇస్తున్న మెరు గైన పాలసేకరణ ధరలు కాని, వివిధ సంక్షేమ కార్యక్రమాలలో కాని, ఇవ్వవలసిన బోనస్‌లో కాని ఎటువంటి భంగం వాటిల్లదని బుధవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో సమితి పాడి రైతుల అందరికి చైర్మన్ చలసాని ఆంజనేయులు భరోసానిచ్చారు. విజయవాడ ఫ్యాక్టరీ ఆవరణలో 33వ సర్వ సభ్య సమావేశం చైర్మన్ చలసాని ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ గడిచిన ఆర్థిక సంవత్సరం 2023 -2024లో టర్నోవర్ రూ.1200 కోట్లు అని గత సంవత్సరంతో పోలిస్తే 9 శాతం వృద్ధి సాధించామని, పాల సేకరణలో నాలుగు శాతం వృద్ధి సాధించామని చెప్పారు. వరద ముంపు విపత్తులో సమితి భవిష్యత్తు తగిన సహాయ సహకారాలు అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని చెప్పారు. ఇటీవల వరదలకు సమితి స్టాఫ్ క్వార్టర్స్‌లో గ్రౌండ్ ఫ్లోర్లు మునిగి పూర్తిగా నష్టపోయిన సుమారు 36 సమితి సిబ్బంది కుటుంబాలకు రూ 17 లక్షలను సమితి సిబ్బంది, పాలకవర్గం వారు విరాళంగా సర్వసభ్య సమావేశంలో అందించారు. ఈ కార్యక్ర మంలో మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వరబాబు, సమితి పాలక వర్గ సభ్యులు, ట్రస్ట్ సభ్యులు, ఫీడ్ కమిటీ సభ్యులు, సంఘ అధ్యక్షులు, సమితి అధికారులు, సమితి సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.